PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం * * విజయవాడ బుధవారం 13-6-1973 Regd.H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 60 సంచిక 71 6 పుటలు వెల 16 పైసలు

ప్రతి శుక్రవారం ఆంధ్రజనవాహిని వారపత్రిక తప్పక చదవండి
కొత్త సీరియల్స్‌తో. వ్యంగ్య చిత్రాలతో. తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.

అందమైన వజ్రములు
స్వ గుణోత్కృష్టమైన ఆనంద మిచ్చే బహుమతి... అది మంచిదై వుండాలి పైగా మీరే ఇవ్వదలిచిన శ్రేష్ఠమైన వజ్రములకు వేరు పొందిన
బా పాలాల్ & కంపెనీ
నగలు చౌకబజారు, రత్నపేట బజారు, విజయవాడ.

సమైక్యతకే పలువురు నాయకుల మొగ్గు: హైదరాబాద్ చర్చలతీరుపై పంత్ ప్రకటన

సమస్య పరిష్కారంపై ఆశాభావం: రాష్ట్రపతి పాలన రద్దుకు ఇంకా సమయం రాలేదని వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 12.

రాష్ట్ర సమస్య పరిష్కారం విషయంలో తుదకు ఏకాభిప్రాయం ఏర్పడగలదని తాను ఆశిస్తున్నానని దేశీయాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కె సి పంత్ నేటిసాయం తం ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో చెప్పారు.



మ్యా! మీ కంగారు మంది మా, అది అక్షిణ కొరియా జి!"

ప్రధానికి శ్రీ పంత్ నివేదిక

14వ తేదీన సమర్పణ

హైదరాబాద్, జూన్ 12: దేశీయాంగ శాఖలో మంత్రి శ్రీ కె. సి. పంత్ ఇక్కడ ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ప్రతినిధులతో జరిపే చర్చల సారాంశాన్ని 14వ తేదీన విదేశ పర్యటనకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బయలుదేరి వెళ్ళడానికి ముందే వివరించగలరని తెలుస్తున్నది.

(8 వ కాలం తరువాయి)

"సుకున్నారు

శ్రీ బసిరెడ్డి తరువాత పత్రికల వారికి ఇలా చెప్పారు:

"మా కార్యాచరణ సమితి తీర్మానాలేవో వారికి చెప్పాము మీరే ఒక పరిష్కారం సూచిస్తే మంచిదన అని వారు అన్నారు తెలంగాణాలో కొందరు నాయకులు విడియాలకూడా ఎరిగిన లోకి తీసుకొని సమైక్య రాష్ట్రంలో అభివృద్ధి బాగా సాధ్యమో, విస్న రాష్ట్రంలో సాధ్యమో ఆలోచించమన్నారు మేము స్పష్టంగా మా సమితి తీర్మానాన్ని చెప్పేశాము"

ముల్కీ సమస్యపై గత ఎనిమిదిమాసాలుగా కొనసాగుతున్న సంక్షోభాన్ని పరిష్కరించే ప్రయత్నంలో శ్రీ పంత్ ఇక్కడకు వచ్చి నిన్న, నేడు రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలనను తొలగించడానికి ఇంకా సమయం రాలేదని తాను భావిస్తున్నట్లు శ్రీ పంత్ పేర్కొన్నారు.

ఉభయపక్షాల మధ్య సుహృద్భావం, అవగాహన ఉంటే విభేదాలు తొలగిపోవడం అసాధ్యమని తాను భావించడంలేదన్నారు.

సమస్యకు సత్వరంగా పరిష్కారం కనుగొనాలని కేంద్రం ఆసక్తితో ఉన్నదని, ప్రధాన మంత్రి ఆతురతగా ఉన్నారని ఈ కారణంవల్లనే ప్రతిఒక్కరితోను మాట్లాడే నిమిత్తం ఇక్కడకు సంపించబడ్డానని నేను తిరిగివెళ్ళి ప్రధాన మంత్రికి అన్ని విషయాలను వివరిస్తానని శ్రీ పంత్ పేర్కొన్నారు.

శ్రీ పంత్ రేపు ఉదయం ఢిల్లీకి తిరిగి వెడుతున్నారు.

"ఈ రాష్ట్రం ఎదుర్కొన్న సమస్య పరిష్కారానికి ప్రధానమంత్రి ఎంతో ఆత్రతతో ఉన్నందువల్లే నన్నిక్కడకు పంపారు. నేను మాట్లాడిన వారిలో చాలా మంది ఉభయ ప్రాంతాలవారు కలసి మెలసి జీవించాలనే వాంచను వెల్లడించారు. వారిలో ఉండే బేధాభిప్రాయాలను తొలగింపజేసి సమన్వయం చేయటానికే నేను వచ్చాను. వారిలో ఉన్న వ్యత్యాసాలకన్నా ఏకాభిప్రాయాలు కలవంశాలేహెచ్చుగా ఉన్నవి", అని శ్రీ పంత్ ఇవ్వాళ రాజ భవనంలో పత్రికా ప్రతినిధులతో రెండు రోజులుగా తాము జరిపిన సంప్రతింపుల గూర్చి చెప్పారు.

శాసనసభా కాంగ్రెసుపక్ష నాయకుడుగా శ్రీ పి. వి. నరసింహారావు పేరాని తమకెవరూ చెప్పలేదని ఇప్పుడు ఆ సమస్య తమ ఎదుట లేదని స్పష్టంగా చేశారు.

రాష్ట్రాన్ని ఎదుర్కొన్న ప్రస్తుత సమస్య పరిష్కారమై తేగాని రాష్ట్రపతి పరిపాలనకు నస్తీ చెప్పి ప్రజాపరిపాలన ప్రవేశపెట్టే తొందర ఏమీలేదని, పరిష్కారాన్ని ఇక్కడివారే తమలో తాము సాధించుకోవచ్చునని తొందరలోనే అది సాధ్యపడుతుందనితాను గాఢంగా అభిప్రాయపడుతున్నామని చెప్పారు.

30న శ్రీ పంత్ మళ్ళీ హైదరాబాద్ రాక

ఈ నెల 30న మళ్ళీ తాము వస్తున్నామని దక్షిణమండలసలహాసంఘ సమావేశానికోసం జరవు తామని, తాము ఢిల్లీ వెళ్ళడంతోనే ప్రధాన మంత్రికి, తాము జరిపిన సంప్రదింపుల గూర్చి నివేదిక ఇస్తామని శ్రీ పంత్ చెప్పారు.

శ్రీ పంత్‌ను పత్రికాప్రతినిధులు అడిగిన ప్రశ్నలు, సమాధానాలు ఈ దిగువ ఇస్తున్నాము.

ప్రశ్న: మీ సంప్రదింపులుగూర్చి ఏమి చెబుతారు?

న: నేను చాలా మందిని కలుసుకున్నాను ఇంకా కొంతమందిని కలుసుకుంటున్నాను. నేను వచ్చినప్పటి నుంచి తెరిపిలేకుండామాట్లాడుతూనేఉన్నాను. అనేకరకాలైన అభిప్రాయాలు తెలుసుకున్నాను. గవర్నర్ సలహాదారులు, కొందరు ఇతర అధికారుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నాను.

ప్రశ్న: అనేకరకాల అభిప్రాయాలంటే?

న: బాగుంది. ఏకాభిప్రాయం గల వ్యవహారాలే ఎక్కువవున్నాయి. కొన్నిభిన్నాభిప్రాయాలు లేకపోలేదు. ప్రతివారు చెప్పింది అంతా ఇతరులు ఒప్పుకున్నారనికాదు. నేనిదివరకు ఢిల్లీలో వారిని కలుసుకున్నప్పుడుకన్నా ఇప్పుడు వారిలో సమన్వయం గల పంశాలు ఎక్కువ కనిపించాయి. అప్పటికీ, ఇప్పటికీ ఎంతో కథ నడిచింది. ఎన్నోఆలోచనలు జరిగాయి. ఒకరి అభిప్రాయాలు ఒకరు గ్రహించటానికి మంచి ప్రయత్నమే జరిగింది."

ప్రశ్న: ఆగస్టుదాటి రాష్ట్రపతి పాలన ఉంటుందా?

న: వేచి చూదాము. పరిష్కారం సాధించడానికి అంతా సుముఖంగానే ఉన్నారు.

ప్రశ్న: ప్రత్యేకవాదులు, సమైక్యవాదులు కొన్ని స్థానాలలో ఒకరి అభిప్రాయాన్నొకరు అర్థం చేసుకోయత్నిస్తున్నారు. ఆ కార్యక్రమం ఆరంభమైంది. ఒకరి నొకరు అర్థం చేసుకుంటున్నారు.

ప్రశ్న: మామూలు పరిస్థితి వచ్చినప్పుడు చర్చలో, సమైక్యతో ఆలోచిస్తామని కేంద్రం అన్నదిగదా?

న: ప్రజలలో కలసిమెలసి ఉండాలనే అభిప్రాయం మిక్కుటంగా కనిపిస్తోంది. ఆ సంగతులనే మనం గమనించి వ్యవహరించాలి.

ప్రశ్న: సమైక్యత కావాలన్నారా? విభజన కావాలన్నారా?

సమాధానం: ఇరు ప్రాంతాల చర్చాటు వాదులున్నారు. చాలా మంది ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా కలిసిమెలసి ఉండాలనే దోరణిలోనే ఆలోచిస్తున్నారు.

ప్రశ్న: ఆంధ్రప్రదేశ్ సమైక్యతకుఅను కూలంగానే అభిప్రాయం రూపు తీరుతుందా

సమాధానం: ఆ దోరణిలోనే అభిప్రాయం నడుస్తోంది. ఒకరిపీఠ ఒకరు విరుచుకు పడే బదులు ఒకరి భావాలు మరొకరు అర్థం చేసుకొనాలి. అందువల్ల పరస్పర అవగాహన పెరుగుతుంది. అవసమ్మతం అనుమానం పోతుంది. అదే చాలా అవసరం. ఈ సమస్యకంతకు కొంత చరిత్ర వుందనెముకు. అందువల్ల సుహృద్భావము విశ్వాసము, పరస్పరం ఏర్పడాలి. ఆ ప్రాతిపదిక పైనే స్థిరమైన ఒప్పందం ఏర్పడాలి. పరిష్కారం కుదరాలి.

ప్రశ్న: మీ సంప్రతింపుల్లో అట్టి ఛాయలు కూడగట్టాయా?

సమా: కనిపించాయి. లేదాలంటే వాటిని తగ్గించి అనుసంధానం చేయడానికే నేను వచ్చాను. వారిలో వారే సర్దుకోవాలి.

ప్రశ్న: మరి మీ బాధ్యత కాదా?

సమా: ఏ ఒప్పందం వచ్చినా ఉభయ ప్రాంతాల వారికి ఆమోద యోగ్యంగా ఉండేట్లు చూడడం మా విధి. పరస్పర సంప్రతింపుల వల్ల, అవగాహన వల్ల అది సాధ్యమవుతుంది. అందుకు ప్రతివారు తోడ్పడాలి అనుసంధానానికి మా సహాయం ఎప్పుడూ వున్నది.

ప్రశ్న: మీకేమైనా ఆశ కనిపించిందా?

సమా: నాకు మంచి ఆశే కనిపించింది. స్నేహ వాతావరణంలో మాటలు జరిగాయి. ప్రతివారు ఏదో విధంగా తోడ్పడాలనే దోరణిలోనే వున్నారు.

ప్రశ్న: మరి మీరు వెళ్లిపోతే వాళ్లను ఒక చోట కూర్చోబెట్టేదెవరు?

సమా: వాళ్లల్లో వాళ్లు మాట్లాడుకుంటూనే వున్నారు. ప్రకటన లు చేస్తున్నారు. ప్రకటనల ద్వారానే కాకుండా కలిసి కూర్చుని మాట్లాడుకోవచ్చు.

ప్రశ్న: సమైక్య వాదులే కలిసి కూర్చోడం లేదు కదా? కూర్చోబెడతారా?

సమా: తమ సలహాను స్వీకరిస్తాను (నవ్వు)

ప్రశ్న: శ్రీ నరసింహారావు నాయకత్వాన్ని గూర్చి ఏవరైనా చెప్పారా?

సమా ఆ దోరణిలో నేవరూ చెప్పారని నేను అనుకోను. నేను జరిపిన సంప్రతింపులనేవి అంశానికి చెందినవి. నాయకత్వంతో సంబంధం లేదు.

ప్రశ్న: నిర్బంధ సమైక్యతకు ఆయన అనుచరులే అడ్డు వస్తున్నారనిఅందువల్ల ఆయన తప్పుకొంటే ఆ ఆటంకంపోతుందని కొందరు అనుకుంటున్నారు కదా?

సమా: మీరా విధంగా తోచవచ్చు. నాకెవరు అలా చెప్పలేదు.

ప్రశ్న: ఇవాళ ఉదయం నీరు ఆయన కిచ్చిన విందులో ఆయనను నాయకత్వంనుంచి తప్పుకోమని సంఘ ఇచ్చినట్లు పుకార్లు వున్నాయి. వాటిని గూర్చి ఏమంటారు?

సమా మీరెక్కడో వలం వస్తున్నారు.

ప్రశ్న: తమరు సూటిగా సమాధానం చెప్పాలి.

సమా. మీరెక్కడో చేసిన పన్నాగాలు ఏం వస్తున్నాయో నా మాటల్లో దాచికోవా సంబంధం లేదు.

ప్రశ్న: ఆయనే రాజీనామా ఇస్తానన్నారని అభిప్రాయ పర్గమే వచ్చిన్నదని వచ్చిన వార్తల గూర్చి మీరు చెబుతారా.

సమా: అది సరికాదు.

ప్రశ్న: ప్రత్యేకవాదులేఆయన్ని నాయకుడుగా గుర్తించవద్దని చెప్పింది మీరు గమనించలేదా?

సమా: పత్రికల్లో చూచాను



యు. పి. లో త్రిపాఠీ మంత్రివర్గం రాజీనామా: రాష్ట్రపతి పాలన తథ్యం

లక్నో, జూన్ 12: ఉత్తరప్రదేశ్‌లో శ్రీ కమలాపతి త్రిపాఠి నాయకత్వానగల ప్రభుత్వం నేడు రాజీనామా చేసింది

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం నేటి మధ్యాహ్నం 12—30 గంటలకు సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా సవ సమను గురించి 4గంటలవరకు చర్చించింది

ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠి పత్రికల వారితో మాట్లాడుతూ, రాజీనామా స్వాలని తన మంత్రివర్గం నిర్ణయించినదని చెప్పార

ఇప్పుడు రాష్ట్రంలో మూడవ విడత రాష్ట్రపతి పాలన ఏర్పడడం తథ్యమయింది.

ఈ రాష్ట్రంలో రాష్ట్ర శాసనసభకు మధ్యంతర ఎన్నికలు జరిగిన తర్వాత 1968 ఫిబ్రవరి 20 న మొదటి సారి రాష్ట్రపతి పాలన విధించబడింది. ఇది ఏడాది పాటు సాగింది.

తర్వాత కాంగ్రెస్— బి. కె. డి. సంకీర్ణ ప్రభుత్వం పడిపోయిన తర్వాత 1970 అక్టోబర్ 2 న మళ్ళీ ఇక్కడ కేంద్రపాలన విధించబడింది.

విధాన సభలో మెజారిటీ వున్నప్పటికీ రాజీనామా చేసిన యు. పి. ముఖ్యమంత్రులలో త్రిపాఠి మూడవ వారు.

మొదట శ్రీ సంపూర్ణానంద పి. సి. సి. అధ్యక్ష పదవికి తన వర్గం అభ్యర్థి ఎన్నికపై తన ప్రభుత్వం భవిష్యత్తును పణం పెట్టి విఫలులై రాజీనామా చేశారు. తర్వాత కామరాజ పథకం కింద 1963 లో శ్రీ సి. బి. గుప్తా రాజీనామా చేశారు.

శ్రీ త్రిపాఠి నేటి ఉదయం న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన ఢిల్లీలో కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు. రాష్ట్రమంత్రివర్గం కూడా ఢిల్లీలో రెండు సమావేశాలు జరిపింది.

గవర్నర్ తన నైనిటాల్ పర్యటన తగ్గించుకొని నేటి మధ్యాహ్నం ఇక్కడకు తిరిగివచ్చారు.

తన మంత్రి మండలి రాజీనామా సమర్పించేందుకు ముఖ్యమంత్రి పార్టీ గవర్నర్ శ్రీ ఆక్టర్‌అలీఖాన్‌ను కలుసుకొన్న కొద్దినిమిషాలకు రాష్ట్ర ప్రభుత్వ న్యాయసలహాదారు కోసం కబురు పంపారు.

గవర్నర్ ప్రకటన

రాష్ట్రమంత్రి వర్గం రాజీనామా పై తన నిర్ణయాన్ని నేడు కాని, రేపు గాని రాష్ట్రపతికి పంపగలనని గవర్నర్ అక్టర్‌అలీఖాన్ విలేకరులకు చెప్పారు. రాజభవన్‌లో ముఖ్యమంత్రితోనే నిమిషాల సేపు చర్చలు జరిపిన అనంతరం గవర్నర్ శ్రీ ఖాన్ పై ప్రకటన చేశారు.

శ్రీ త్రిపాఠి ఇప్పుడే తన రాజీనామా సమర్పించారని తాను దానిని పరిశీలించగలనని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిసమక్షంలో తాను ఆ లేఖను చదివి, దానిని మళ్ళీ తాను పరిశీలించగలనని చెప్పినట్లు ఆయన తెలిపారు.

శ్రీ త్రిపాఠి తన రాజీనామాకు కొన్ని కారణాలు తెలిపారని, వాటిని పరిశీలించడానికి తనకు వ్యవధి కావాలని గవర్నర్ అన్నారు. ఆ కారణాలు ఏమిటో తెలుపడానికి గవర్నర్ నిరాకరిస్తూ, "కొంతసేపు ఆగండి— మీకే తెలుస్తాయి" అని అన్నారు.

శాసనసభలో మెజారిటీ గల ముఖ్యమంత్రి రాజీనామాను ఆమోదిస్తారా? అని ప్రశ్నించగా, "ఇదే తన సమస్య" అని గవర్నర్ అన్నారు.

ఆంధ్ర — తెలంగాణా వేర్పాటువాద నాయకులకు శ్రీ పంత్ సలహా

రాష్ట్ర విభజన మినహా మరొక పరిష్కార మార్గానికి అన్వేషణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12:

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితి బాగా మెరుగైనది గనుక దేశంలో ఏర్పడిఉన్న క్లిష్ట పరిస్థితి దృష్ట్యా, విభజన వినాపేరు పరిష్కార మార్గ మేదయిన రాష్ట్రనాయకులు అన్వేషించడం శ్రేయస్కరమని కేంద్ర దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ ఇవాళ ఆంధ్ర—తెలంగాణా వేర్పాటువాదుల నాయకులకు హితోపదేశం చేసినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది,

తమ దగ్గర వేరు పరిష్కార మార్గ మేమీ లేదని వారు సమాధానమివ్వగా పరస్పర అవగాహన, ఉభయ ప్రాంతాల ప్రజల కోరికలు మన్నించి ఆలోచించాలని, పరిష్కారం సాధించవలసిన బాధ్యత ప్రధానంగా రాష్ట్ర నాయకులదేనని వారు హెచ్చరించినట్లు తెలుస్తోంది.

పి.వి.చర్చలకు ప్రాధాన్యత

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు ఇవాళ ఉదయం రాజభవన్‌లో శ్రీ పంత్‌ను కలుసుకుని మాట్లాడినదానికి రాజకీయవర్గాలవారు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. వారి అనుచరులయిన శ్రీ రాజారాం, శ్రీ మాణిక్‌రావ్, శ్రీ గోవింద్ సింగ్, శ్రీ జగన్నాథరావు ఈ రోజు రెండు గంటల వరకు కూర్చున్న, శ్రీ పంత్‌కు చెప్పవలసిన అంశాల గూర్చి ముసాయిదా ఖరారు చేశారు. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి యిచ్చిన పంచసూత్ర పథకమే శిరోధార్యమని, దపుర్జన్య సంఘటనవల్ల దానిని మార్చడం మంచిదికాదని అన్నారు. వారు అభిప్రాయపడ్డారట. ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం తలపెడిన 14 అంశాలు కేంద్రం ఆమోదించాలని కూడా వారు ఉద్ఘాటిస్తున్నారు ప్రాంతీయ సంఘం రద్దు చేయక విద్య, ఉద్యోగాలు అందులో నుంచి తీసివేయాలనీ రాయలసీమ అభివృద్ధి మండలి, తెలంగాణా ప్రాంతీయ సంఘం అలాగే ఉండాలనీ, రాష్ట్రమంతటికీ ప్రణాళికా మండలి వచ్చినప్పుడు వాటిని ఇందులో ఇమడ్చవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు రాజారాం బృందం సాయంత్రం ఆరు గంటలకు శ్రీ పంత్‌ను కలుస్తారు.

"కేంద్రం మరోసారి చేయి కాల్చుకోదు"

ప్రధాని పంచసూత్రపథకం గాక మరే దయినా కేంద్రం చెప్పాలని ఆంధ్ర ప్రత్యేకవాదులు శ్రీ పంత్‌కు సూచించినప్పుడు, ఇదివరకు భారతప్రభుత్వం ఒకసారి "వేలుకు కాల్చుకున్నదనీ", మరొకసారి అటువంటి పొరపాటు చేయదలచుకోలేదనీ మెత్తగా చెప్పినట్లు చెబుతున్నారు.

పి. వి. వైఖరి

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అయితే పత్రికలవారికి పంత్— తమ మధ్య జరిగినది చెప్పు యిచ్చగించలేదు. వేర్పాటువాదులు సహేతుకమైన నిధంగా దారికి రాకపోతే, రాష్ట్రపతి పరిపాలన మరికొంత కాలం కొనసాగించడం మంచిదే నని మాజీ ముఖ్యమంత్రి అభిప్రాయమని వారి సన్నిహితుల ద్వారా తెలుస్తోంది. నాయకత్వం విషయంలో కూడా ఆయనయితే, ఇది వరకే తప్పుకుంటామని అన్నా అధిష్టాన వర్గమే అప్పుడే రాజీనామాను వద్దని అన్నారనీ, వారు గీసిన గీటును ఆయన ఏనాడూ దాటలేదనీ, తక్షణంవారు రాజీనామా ఇమ్మంటే ఆయన రాజీనామా ఇవ్వ సిద్ధంగా ఉన్నారనీ ఆయన అనుచరులు ఒకరు చెప్పారు. సమైక్యతకు ఆయన అంకితమయిన వ్యక్తి అనీ, అలాగని తెలంగాణాకు ఏ విధంగా అన్యాయం జరగడం వారికి ఇష్టంలేదనీ, తెలంగాణాకు అన్యాయం జరగరాదంటే ఆంధ్రకు న్యాయం చేయకూడదని చెప్పినట్లు అనుకోరాదనీ కూడా ఆయన అన్నారు.

రాష్ట్రాన్ని రాష్ట్రపతిపాలన చక్కదిద్దలేదని కేంద్రమైనా దాని చక్కదిద్దాలి లేదా ఆ బాధ్యతను తమకు వప్పజెబితే ఏ విధంగా చేయాలో తాము చేసి చూపగలమని కేంద్రప్రభుత్వానికి డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ పంత్ ద్వారా ఒక సవాల్‌ను పంపారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ పంత్‌ను కలుసుకుని పత్రికా తమకు సమర్పించిన జ్ఞాపకాన్ని లోతుగా "నాకు పై పై సలహా మెచ్చులు, బాగుగా త్రి విజయాలు సరిపడవు. శాశ్వతమైన స్థిర పరిష్కారంకావాలి" అని చెప్పినట్లు అని డాక్టర్ చెన్నారెడ్డి పత్రికల వారికి చెప్పారు

"నేనొక చిట్కా చెప్పాను ఆ మందు వేసుకుంటే రోగం కుదురు తుంది ఆమందు వాడుకోవడమో, లేదో వారి ఇష్టం" అని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు,

అయితే మీరూ పాత వైద్యులే నన్న మాట అనగా, డాక్టర్ చెన్నారెడ్డి, "నేను వయస్సులో ఒకటో రెండేళ్ళు పెరిగి వుండవచ్చు, మందు మటుకు రోగం చూసే చెప్పాను" అన్నారు,

శ్రీ రెడ్డి యింకా యిలా అన్నారు:

"ఈ సమస్య పరిష్కారం కావాలి. అందుకు ఒక ఏడాదిపాటు వున్న పరిస్థితి వుండ నివ్వండి. ఏడాది తరువాత సమైక్యతో, విభజనో, ప్రజల అభిప్రాయం తెలుసుకోమనండి. ఏడాది తరువాత నాకు ఏదో అనుకూలం అవుతుందనిగాని, ఉద్యమం సాగించడానికి నేను అలసిపోయానని గాని విమర్శకులు చెప్పేమాటలు నేను ఖాతరు చేయను వెంటనే ప్రజాభిప్రాయం తెలుసుకునే వాతావరణం లేదని పెద్దలు అన్నందున నేను సరేనంటున్నాను

నా మటుకయితే రేపయినా సిద్ధమే, వాళ్ళు సమైక్యత అంటూరా శిరసావహిద్దాము విడిపోదామంటూరా వారి ఆజ్ఞ శిరసావహిద్దాము

అంతవరకు పోచంపాడు, శ్రీశైలం, వంశధార అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడానికి హృదయపూర్వకంగా పని చేద్దాము ఇంతకన్నా నేను చెప్పగల పరిష్కారంలేదు నన్నది? ప్రజాభిప్రాయం తీసుకోకపోతే ఎవరు పడితేవారు ఎప్పుడు పడితే అప్పుడు తగాదా పెట్టుకోవచ్చు ఒకసారి ప్రజాభిప్రాయం తీసుకుంటే ఎవరూ ఇక సోరెత్తే వీలుండదు మాకుమంచిది ప్రజలకుమంచిది కేంద్రానికి మంచిది ప్రతిదానికి నిందను వారు భరించవలసిన అవసరం వుండదు రాష్ట్రపతి పాలనవల్ల జరుగవలసిన ఉపకారం రాష్ట్రానికి జరుగ లేదు

ఆంధ్రకాంగ్రెసు కార్యాచరణ సంఘం పక్షాన పదమూడు మంది శ్రీ పంత్‌ను

(మిగతా 1వ కాలంలో)

విభజన ఒక్కటే పరిష్కారమార్గం: పంత్‌కు వేర్పాటు వాదుల వివరణ

హైదరాబాద్, జూన్ 12:

ప్రత్యేకఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణ సంఘం నాయకులు శ్రీ పి. బసిరెడ్డి, ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్‌పోరం అధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రభృతులు ఈవాళ ఉదయం ఇక్కడ రాజభవన్‌లో దేశీయాంగశాఖసహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకుని రాష్ట్రం ఉభయప్రాంతాల్లో ప్రస్తుతం నెలకొనివున్న అనిశ్చిత స్థితికి ఆంధ్రప్రదేశ్ విభజన ఏకైకమార్గమని స్పష్టంగా చేశారు.

శ్రీ పంత్ ఇవాళ ఉదయం వేర్పాటు వాదులు, సమైక్యత వాదులకు చెందిన పలువురు నాయకులతో పంతరాలు జరిపారు. శ్రీ పంత్‌ను ఇవాళ కల్సుకున్నవారిలో మాజీముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు, ప్రదేశ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్‌ఇస్మాయిల్, మాజీమంత్రులు సర్వశ్రీ కె. విజయభాస్కరరెడ్డి, కీలం సిద్దారెడ్డి, లొండా నారసరెడ్డి ప్రభృతులున్నారు.

ఆంధ్ర ప్రాంత సమైక్యవాదులు

ఆంధ్రప్రాంతానికి చెందిన సమైక్యవాదులైన 37 మంది శాసన సభ్యులు శ్రీ పండరి వెంకట్రకృష్ణారావు, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గార్లు నాయకత్వాన శ్రీ పంత్‌ను కలుసుకున్నారు. శ్రీ పంత్ అన్ని వర్గాలవారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు.

ఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణ సమితి పక్షాన శ్రీ బసిరెడ్డి నాయకత్వంలో సర్వశ్రీ వి కృష్ణమూర్తినాయుడు, చింతలపాటి సీతారామచంద్రవర్మ,పాదమూర్తిరాజు సాగి సూర్యనారాయణరాజు, ఎం. ఆర్. అప్పారావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. టి రాజు శాసన సభ్యులు సర్వశ్రీ అక్కినేని భాస్కరరావు, బి. నీరప్ప చనుమోలు వెంకటరావు, ఎడపాట్లి వెంకటరావు, ఎ. వెంకటరెడ్డి, శ్రీమతి ఎస్ విజయలక్ష్మి వున్నారు.

ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు పోరం తరపున డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఒక్కడే శ్రీ పంత్‌ను కలుసుకున్నారు

తెలంగాణా ప్రజాసమితికి చెందిన పార్లమెంటు సభ్యులు సర్వశ్రీ ఎస్. బి. గిరి, ఎం. సత్యనారాయణరావు, ఎం ఎం. హాషిం, శాసన సభ్యులు శ్రీ పి జవాల నరేడ్డి ప్రభృతులు శ్రీ పంత్‌ను కలుసుకుని రాష్ట్ర విభజనకు సత్వర చర్యలు తీసుకోవాలని కూచారు ఈ సమస్య పరిష్కారానికి రవుండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలనివారు కోరారు. ఆంధ్రప్రదేశ్ విభజన మినహా అన్ని విషయాలలో తాము ప్రధాన మంత్రి అభ్యుదయ విధానాలను బలపరుస్తున్నామని వారు చెప్పారు.

మాజీమంత్రి శ్రీ జె. చొక్కారావు ఇవాళ శ్రీ పంత్‌ను కలుసుకున్నారు. పరస్పరం ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకున్నామని శ్రీ చొక్కారావు తెలిపారు.

సిద్ధాంతం వద్ద దోపిడీ

మార్కూరు, జూన్ 12: పేకేరు గ్రామవాస్తవ్యులొకరు ఈ నెల 8వ తేదీ రాత్రి మోటూరు స్టేషన్‌పై వెడుతుండగా కొందరు దుండగులు టాక్సీలో రావుంపాలెం పైపు నుంచి వచ్చి సిద్ధాంతం దాటిన తరువాత మోటూరు స్టేషన్‌ను అటకాయించి బాలురు చూపి ఆయన వద్ద ఉన్న రు. 1100 అపహరించి, మోటూరు స్టేషన్ బైరన్లను కోసివేసి, భర్యలకు గాను రు. 3 ఇచ్చారు. అంత ఆయన ఈ విషయాన్ని పోలీసులకు ఏర్పాటు చేశారు. రావులపాలెం—పాలకొల్లు మధ్య ఈ విధంగా దుండగులు దోపిడీ చేయడం యిది మూడవ పర్యాయం.

FREE BORDING & LODGING

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు

కావలి (పొన్టు) నెల్లూరు (జిల్లా)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖచే గుర్తించబడిన ఇండస్ట్రియల్ స్కూలు లీవింగ్ సర్టిఫికేట్ కోర్సులలో 1973—74 సంవత్సరము ప్రవేశములు.

నోటిఫికేషన్

మోటారు మెకానిజం	—	1 సంవత్సరం
ఆటో సర్వీసింగ్	—	1 సంవత్సరం
రేడియో సర్వీసింగ్	—	1 సంవత్సరం
ఎలక్ట్రికల్ వైరింగ్	—	1 సంవత్సరం

విద్యార్థులు— 8వ తరగతి పాసై ఉండవలెను.

వయస్సు 13 సం. నుండి 18 సం. లు, అధిక వయస్సుగలవారి విషయమై ప్రిన్సిపాల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ హైదరాబాదు వారి తీర్మానాలకు లోబడి ప్రత్యేక పరిస్థితులలో ప్రవేశము కలుపబడును. గుర్తింపు పొందిన ఇండస్ట్రియల్ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు ఎగ్జామినేషన్‌లు ఉత్తీర్ణులైనవారికి ఆంధ్రప్రదేశ్. టి. సి. లేదా గవర్నమెంటు వర్క్‌షాపులలోను క్యాషు గవర్నమెంటు సంస్థలలో మెకానిక్స్ గా రిక్రూట్‌మెంటుకు అర్హతలు కలవు. 20 సంవత్సరములలోపు యున్న గల వారికి ఉచిత భోజన, వసతి సౌకర్యములు ఇవ్వబడును. పేదలు, గిరిజన ప్రదేశములైన మెట్టం తిర్లపాడు వారిలో 10 శాతం విద్యార్థులకు మాసాలు అరవయారం విద్యార్థులలో కాంపిటేటివ్ పరీక్షలు నందిచి, అర్హత ప్రతిభపై ఉపకార వేతనాలు నెలకు రు. 15 లు ఇవ్వబడును. అధిక వివరములు ప్రిన్సిపాల్ వారి వద్ద దొరకగలవు పై అర్హతలు లేదా 2 లు సం. లు పాసయిన విద్యార్థులు. దరఖాస్తులు 30—6—73 లోపు పంపుటకు వలయును.

ఎస్ కృష్ణమూర్తి, కరస్పాండెంట్.

అమ్మబడును

నావద్ద బ్లాక్‌స్టోన్ 31 H.P. M.D. టైప్ గల రన్నింగ్ కండిషన్‌లో వున్న ఇంజను అమ్మబడును. వివరములకు:— మైగాపుల వెంకట సూర్యనారాయణ ప్రొప్రయిటరు: శ్రీ వెంకటేశ్వర రైస్‌మిల్ ఆఫీసు, వ. గో. జిల్లా

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ యివ్వబడును. ప్రాస్పెక్టుసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్,
27—1—24, ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2.

తెల్లవెంట్రుకలు లుండవు

పోగడుగం మాకు ఇష్టంలేదు. కానీ మా "కృష్ణ రంజనీ" ఆయుర్వేదిక్ హెంబెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లనిగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలతో వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కలుగజేయును వృద్ధి పరచును. లభించినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. ఆయిల్ బాటిల్ రూ. 10/— తపాలా ఖర్చు వాసము. ధర రు. 10/—

Ram Trading Co., [V.N.]
P. O. Katri Sarai [Gaya]

ఆంధ్రసచిత్ర వారపత్రిక చదవండి!

ల్యాండు సీలింగు చట్టము

1973 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల చట్టము. సరళమైన తెలుగులో వ్రాయబడినది. 1—1—73న రాష్ట్రపతి ఆమోదము పొందినది. పది ఎకరాల పల్లం భూమికిగాని 25 ఎకరాల మెరకగాని మించి యున్న ప్రతి ఒక్కరు డిక్లరేషను దాఖలు చెయ్యాలి. లేదా జైలు శిక్ష. కాపీ వెలకూర్చలు మాత్రమే. వి.సి.పార్టీ అదనము. కావలసినవారు క్రింది అడ్రసుకు వ్రాయండి. పది కాపీలు మించికొన్న Book - Sellersకు గాని ఎవరికైన 25% కమీషను యివ్వబడును.

వడ్లమాని వెంకటరమణ B.A B.L, అడ్వొకేట్
ఫ్రెజరుపేట, కాకినాడ—1.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పై దరాబాదు డివిజనల్ ఆఫీసు మా ఆఫీస్‌నుండి యివ్వబడిన 37837892 నెంబరుగల ఇన్సూరెన్సు పాలసీ పోగొట్టుకొని పోయినదని నోటీసు వచ్చినందువల్ల, అభ్యంతరం తెల్పు పత్రం ఈ దినమునుండి ఒకనెలలోపూకు చేరనియెడల, దూప్లికేటుపాలసీ శ్రీ వలిగిరి శ్రీరాములు, ల్యాండులార్డ్, వాయనవారిపల్లి, వలకం చెర్వు పోస్టు, అనంతపురంజిల్లా వారికి మాచే ఖ్వబడును. కె. వి. సై. శాస్త్రి, డివిజనల్ మేనేజరు, హైదరాబాదు, తేది 12—6—73

5 వ ప్రణాళిక పెట్టుబడులను కొంత మేరకు తగ్గించవచ్చు

ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధర్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 12 : ధరలు నివ రీతంగా పెరిగిపోయినందున వస్తూత్పత్తిలో కొరత ఏర్పడినందున, పూహించని ఇతర ఆర్థిక పరిణామాలు ఏర్పడినందున అయిదవ పంచవర్ష ప్రణాళికలో పెట్టుబడులు కొంత మేరకు తగ్గించబడవచ్చునని ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి. పి. ధర్ చెప్పారు.

ఆకాశవాణి విలేఖరికి యిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన పై విషయాలు చెప్పారు.

నిధుల కేటాయింపుల విషయంలో కొత్తగా మరికొన్ని రంగాలకు ప్రాధాన్యం ఇవ్వవలసి వచ్చిందని, వీటికి అవసరమయ్యే నిధులు పెద్ద మొత్తాలుగా ఉండకపోవచ్చునని ఆయన అన్నారు.

సమాజంలోని బలహీనవర్గాల కోసం, కనీసావసరాల కార్యక్రమం రూపొందించబడిందని, అధికోత్పత్తి సాధన లక్ష్యంతో వివిధ పథకాలు అమలు జరుపబడతాయని శ్రీ ధర్ పేర్కొన్నారు.

విదేశాలనుంచి మనం 40 లేదా 60 లక్షల టన్నుల ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోనున్నామని, దీనివల్ల మన విదేశీ మారకద్రవ్య స్థితి అనుకున్నంత హెచ్చుగా దెబ్బతినకపోవచ్చునని, దీని ప్రభావం మన ప్రణాళికపై ఉండదని కూడా ఆయన చెప్పారు

ఆర్థికంగావచ్చినపరిణామాలు పూహించినవి కావని ఈ కొత్త వాస్తవ పరిస్థితి ప్రభావం అయిదవ ప్రణాళికపై తప్పకుండా పడుతుందని శ్రీ డి. పి. ధర్ అన్నారు.

అధిక ధరలు, వస్తూత్పత్తిలో కొరత మన ఆర్థిక వ్యవస్థను పెన వేసుకుని వున్నవని అయినా అయిదవ ప్రణాళిక పురోగతికి ఇవి ఆటంకం కాబోవని తాను నమ్ముతున్నానన్నారు "అయితే పెట్టుబడుల కేటాయింపులో కొన్ని చిక్కులు, తగ్గింపులు రావచ్చు. ఈ తగ్గింపులు పెద్దవిగా వుండక పోవచ్చు. అయిదవ ప్రణాళిక విషయంలో మనం పెట్టుకున్న లక్ష్యాలలో కొంతమేరకు నెరవేరకపోవచ్చునని నేను చెప్పకపోతే నా విధిని నక్రమంగా నిర్వహించినట్లు కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

ఆహార ధాన్యాల సమస్య పై ఇలా అన్నారు "ఆహార ధాన్యాల దిగుమతి అనివార్యం. మనకు అవసరమైన వాటిలో కొంత భాగాన్ని దిగుమతి చేసుకోవడం తప్పకూడదు. కొన్ని ప్రాధాన్యం గల పథకాలను ప్రక్కన పెట్టి ధాన్యాల దిగుమతికి నిధులు వెచ్చించక తప్పదు. ఇంతమాత్రాన ఆందోళన చెందనవసరం లేదు. ధాన్యాల దిగుమతి వల్ల విదేశమారక ద్రవ్యం ఖర్చు అవుతుంది. ఇందువల్ల అనేక అవసర వస్తువుల ఉత్పత్తికి పెట్టుబడులు బాగా తగ్గి పోతాయనడంలో సందేహం లేదు. అయినంత మాత్రాన మన ఆర్థిక వ్యవస్థ దెబ్బ తిని పోగలదని భావించనక్కర్లేదు. మనం ఎగుమతులను అభివృద్ధి చేసుకోడానికి మరింత గట్టిగా కృషి చేయవలసి వుంటుంది

విదేశాలనుంచి పొందే సహాయాన్ని పూర్తిగా విరమించుకునే లక్ష్యం విషయంలో గల ఆనుమానాలను నివృత్తి చేస్తూ, అయిదవ ప్రణాళికాంతానికి ఇప్పటి అంచనాల ప్రకారం విదేశీ సహాయం వెయ్యి కోట రూపాయలకు తగ్గి పోగలదని అప్పు చేసే మూడు వేల కోట్లలోను 2 వేల కోట్లు తిరిగి చెల్లించగలమని శ్రీ ధర్ పేర్కొన్నారు.

చెల్లింపులు, వడ్డీ కలసి రు. 2500 కోటు వుంటుందని ప్రైవేట్ రంగంలో బకాయిల చెల్లింపులు రు. 300 కోట్లు అని, ఇది గాక మన దేశం ఇతర దేశాలకు రు. 200కోటు సహాయం చేయగలవని హామీలు ఇచ్చి వున్నదని ఆయన చెప్పారు.

అయిదవ ప్రణాళికకు 3 వేల కోట్ల విదేశీ సహాయం చాలదని అందువల్ల స్వయంగా విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించుకునేందుకు గట్టి కృషి అవసరమని శ్రీ ధర్ అన్నారు.

హిందూపురంలో శ్రీ శంభుప్రసాద్ వర్ధంతి సభ

హిందూపురం, జూన్ 12 : స్థానిక బాపూజీ కళానికేతన్‌వారి ఆధ్వర్యాన నికేతన్ సభాభవనంలో కీ.శే: శ్రీ శివలింగ శంభుప్రసాద్ ప్రథమ వర్ధంతి సభ జరిగింది. శ్రీ ఆర్. నారాయణశర్మ అధ్యక్షత వహించారు. నికేతన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. కె. రెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.

ఆంధ్రపత్రిక ఆంధ్రుల ఆదరాభిమానాలు పొందటానికి శ్రీ శంభుప్రసాద్ సారధ్యం, నిశిత విమర్శలతో వెలువడిన వారి సంపాదకీయాలే కారణమని శ్రీ శర్మ అన్నారు నికేతన్ సంయుక్త కార్యదర్శి శ్రీ నంజాయప్ప వందన సమర్పణ చేశారు.

మహారాష్ట్ర మంత్రిపై ఘెరావో : అహ్మద్‌నగర్‌వద్ద సంఘటన

పూనా, జూన్ 12 : మహారాష్ట్రసాంఘిక సంక్షేమశాఖ సహాయమంత్రి శ్రీ డి టి రూపవతేను, అహ్మద్‌నగర్ సమీపాన నిన్న ఘెరావో చేసి, అనేక మంది పోలీసు వారు గాయపడే విధంగా విపరీతంగా రాళ్ళు విసరటానికి పూనుకొన్న దవుర్జన్యయుత మైన గుంపును చెల్లాచెదురు చేసేందుకు పోలీసులు భాష్పవాయువు ప్రయోగించారు

వంటోరే ప్రాంతంలోని 12 వేల హెక్టారుల భూమికి సేద్యపు నీటి అవసరాలకు మూలాడాముమునుంచి ప్రత్యేకంగా ఒక కాల్వను త్రవ్వించాలని కోరుతూ యీ గుంపు, ఆ విధంగా దవుర్జన్యపూరితంగా వ్యవహరించటం జరిగింది

రాయితగిలి ఒక పోలీసు బంట్రోతు కిందపడిపోయి స్మృతి కోల్పోవడం జరిగింది ఒక ఆఫీసరు 17 మంది కానిస్టేబుల్స్ స్వల్పంగా గాయపడ్డారు భాష్పవాయు ప్రయోగం జరిగాక గుంపు చెల్లాచెదురయింది 10 రవుండ్లు భాష్పవాయుగోళాలు ప్రేల్చబడినది

అయిదుగురు స్త్రీలతో సహా సుమారు 45 మందిని కస్టడిలోకి తీసుకున్నారు శ్రీ రూపవతేకు ఎట్టిహాని జరుగలేదని, ఏ విధమైన హాని లేకుండా తప్పించుకోగలిగారని అహ్మద్‌నగర్ డి ఎస్ పి తెలియచేశారు

నిన్న ఉదయం 9 గంటలనుంచి అహ్మద్ నగర్‌కు 25 కిలో మీటర్ల దూరంలోని పంబోరీ— పాటావద్ద, స్త్రీలతో సహా సుమారు 2500 మంది ప్రదర్శకులు రోడ్డుపై బైటాయింపు జరిపారు మంత్రి రూపవతే, అహ్మద్‌నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ రామనాథ్‌పాత్రోను, శ్రీ ఏకనాథ్ నింబాల్కర్ ఎం ఎల్ ఏ తోసు రావారికి వెడుతూవుండగా 11 గంటలవేళ నగర్— మన్మాడ్ రోడ్డుపై ఆటంకం పరితంగా నిర్బంధపరచి వచ్చింది ప్రదర్శకులు రోడ్డుపై రాకపోకలను 6 గంటలసేపు ఆటంకపరిచారు

'సమైక్యవాదులు ముందుగా ప్రాతిపదిక రూపొందించాలి'

భాట్టం, మండలి ప్రభృతులు 37 మంది ఆంధ్ర సమైక్యవాదులకు పంత్ సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12 : ఆంధ్ర ప్రాంత సమైక్యతావాదులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఆధ్వర్యాన ఆంధ్రసమస్య పరిష్కారానికి ఒక విజ్ఞప్తిని కేంద్ర మంత్రి శ్రీ కె. సి. పంత్‌కు రాజభవన్‌లో సమర్పించారు, శ్రీ పంత్‌ను కలసిన రాయబారవర్గంలో ఇంత పెద్దబృందం మరొకటి లేదు. శ్రీ పంత్‌ను కలుసుకుని వచ్చాక ఆ రాయబారవర్గ సభ్యుల వాదనలలో అంత ఉత్సాహం, చురుకు కనిపించలేదు. దానికి నిదర్శనమిది అన వచ్చు. బయటకువచ్చి రావటంతోటే, మాటలంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ ఆనెంవెంకటరెడ్డి "ఈ మధ్య కాలంలో ప్రజాప్రభుత్వం ఏర్పడే సూచన కనిపించదు" అన్నారు.

సమైక్యతా వాదులయిన 37 మంది శాసన సభ్యుల పక్షాన శ్రీ పంత్‌కు సమర్పించిన వినతి పత్రాన్ని మాజీమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు పత్రికల వారికి విడుదల చేశారు. శ్రీ ఆనెం వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్య గురించి శ్రీ కృష్ణారావు దృష్టికి తీసుకురాగా, అటువంటి అభిప్రాయం తమకేమీ కలుగ లేదనిఅన్నారు. శ్రీ పంత్‌తో రాష్ట్రపతిపాలన అంశం చర్చ జరుగలేదని ఆయన వెల్లడించారు, సమైక్యవాదులంతా పరస్పరం సంప్రదించుకుని ముందుగా ఒక ప్రాతిపదిక ఏర్పరుస్తే, అనంతరం చర్చలు వాదులతో చర్చించ వచ్చని శ్రీ పంత్ తమకు సూచించారని శ్రీమండలి వివరించారు.

శ్రీ పంత్‌ను కలుసుకున్న ఆంధ్రప్రాంత సమైక్యతా వాదులలో ఈ క్రింది వారు ఉన్నారు. మాజీమంత్రులు సర్వశ్రీ ఎ. భగవంతరావు, భాట్టం శ్రీరామమూర్తి, మండలి వెంకటకృష్ణారావు, ఆనెం వెంకటరెడ్డి, సి.హెచ్. దేవానందరావు, పి.వి.చౌదరి, బి. సోమశేఖర్, వడ్డె నాగేశ్వరరావు, ఆర్. రాజగోపాలరెడ్డి, శ్రీమతి బి. జయప్రద, శాసన సభ్యులు సర్వశ్రీ కాజరామనాథం, ఇ. అయ్యపురెడ్డి, సి.హెచ్.పారథసారథి, గోగయ్య, పరకాల శేషావతారం, ఎం. ఆర్. జీన్, కె. వరదయ్య, జె. ముత్యాలు, డి.రామారావు, ఆసిఫ్ పాషా, కోనప్రభాకరరావు, శ్రీమతిఎలిజబెత్ ఆనందబాయ్, శ్రీమతి బి. కళావతి— సర్వశ్రీ వై. చెంచురామయ్య, కె. సోమేశ్వరరావు, ఆర్. సీతారామయ్య కె. శ్రీహరినాయుడు, ఎం. పాలిబుల్లా, మజ్జిగుజలసీదాస్, ఎ. రహ్మాన్‌ఖాన్, టి. జియ్యర్‌దాస్, ఎస్. పి. నాగిరెడ్డి, జి. వి. ఆంజనేయులుశర్మ, బి. వీరారెడ్డి, ఎం. నాసర్ జేగ్, బి. కృష్ణమోహన్ ఉన్నారు.

వినతిపత్రం వివరాలు

రాష్ట్రంలోని సహజ సంపదను పూర్తిగా వినియోగించుకొని, సర్వతోముఖాభివృద్ధి సాధించడానికి సమగ్ర రాష్ట్రం ఉండాలని తాము ప్రగాఢంగా నిశ్చసిస్తున్నామని ఆంధ్రప్రాంత సమైక్యతావాదులు శ్రీ పంత్‌కు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో తెలియజేశారు ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు ఇరు ప్రాంతాల ప్రజల మధ్య సౌభ్రాతృత్వాన్ని సృష్టించాలని అందులో పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో భారీయెత్తున ఉద్య

(మిగతా 6వ పేజీలో)

బస్ డ్రైవర్‌కు 14 మాసాల కటిన శిక్ష

విజయవాడ, జూన్ 12 : సిటీ బస్సును అజాగ్రత్తగా నడిపి, ఒక బాలుని మరణానికి కారణమైన విజయవాడ సిటీ బస్సు డ్రయివరు పద్దబోయిన తిరుపతయ్యకు మొత్తం 14 మాసాల కటిన శిక్ష విధించబడ్డది.

పోయినేడాది జూలై 31వ తేదీనాడు అతి దారుణమైన ప్రమాదాలలో చెప్పదగిన సిటీ బస్సు ప్రమాదానికి తోడైన 14వ నెంబర్ బస్సును నడుపుతున్నముద్దాయి లక్ష్మణ్‌రావు అనే యువకుని మరణానికి కారణమైనాడు. కాడువసాడు నుంచి విజయవాడ వస్తూ ఉన్న 14వ నెంబర్ బస్సు ఎంబ్రు మధ్యస్థాన ప్రాంతంలో ఇంటి దోజనానికై వెళుతూ ఉన్న యువకుని మీదుగా పోయి, రోడ్డు ప్రక్కన గల కాలువను దాటి ఒక బడ్డీ షాపులోకి దూసుకు పోయి ఆగింది. పదో ముగ్గురికి చిన్న గాయాలు అయినాయి. రు ప్రసిద్ధం విద్యాధరపురంలోని, గోపిబాబ్జీ ప్రాంతంలో జరిగింది. నిందితునికి 12 మాసాలు ఒక శిక్ష 3 మాసాలు ఒక శిక్ష విధించడిగా విధించబడ్డాయి. ఈ కేసును ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, ఎస్సై ఆఫ్ పోలీస్ శ్రీ ఎ. సి. టి. చౌదరి పరియంతో దర్యాప్తు చేశారు.

కరుణానిధికి నల్లజెండాలు

తిరువారూర్, జూన్ 12 : ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి గతరాత్రి ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగించడానికి వస్తూ వుండగా నల్లజెండాల ప్రదర్శనం జరిగింది ఈ ప్రదర్శకులు అన్నా డి ఎం కె కుచెందిన వారట డి ఎం కె మంత్రివర్గం రాజీనామా చెయ్యాలని వీరు నినాదాలు చేశారు అయితే మంత్రివర్గం డి . ఎం. కె. జెండాలతో ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

కృష్ణ చిత్రానికి విశ్వనాథ్

"శారద" చిత్రాన్ని అద్భుతంగా డైరెక్ట్ చేసిన కె. విశ్వనాథ్ గారిని, హీరోకృష్ణ తన తదుపరి చిత్రానికి దర్శకుడిగా పెట్టుకున్నారు.

"దేవుడు చేసిన మనుషులు" అగస్టులో విడుదల చెయ్యాలన్న తలంపు కృష్ణకు వుంది. ఈచిత్రంపై ప్రేక్షకులకు కొండంతలుగా వుంది. ఎన్టీరామారావు, కృష్ణ అన్నదమ్ములుగా నటించిన యీ చిత్రం తారకరామారావు ద్వారా విడుదలవుతుంది. వి. రామచంద్రరావు దర్శకుడు. నిర్మాత జి. హనుమంతరావు వ్రాసిన కథయిది.

శ్రీ హనుమంతరావు నిర్మించనున్న తర్వాతి చిత్రానికి కథ, సినిమా అనుకరణ, దర్శకత్వం శ్రీ విశ్వనాథ్ నిర్వహిస్తారు.కృష్ణ, విజయనిర్మల ప్రధాన పాత్రధారులు. సంభాషణలను అప్పలాచార్య, సంగీతాన్ని రమేష్ కూర్చును కోటగిరి గోపాలరావు, ఛాయను వి. ఎస్. ఆర్. స్వామి చేపట్టారు.

నటుడు బాలయ్య సమర్పించు అమృతా

"మై బాబు" తో వాణిశ్రీ, శోభన్.

సినిమా

ఫిలిప్‌వారి "నేరము—శిక్ష" చిత్రానికి కూడా కె. విశ్వనాథ్ గారే దర్శకుడు.

"కోడెనాగు"లో జగయ

కౌముది పిక్చర్స్ శంకర్‌మన్‌కలర్‌లో నిర్మిస్తున్న "కోడెనాగు" చిత్రంలోక్యారెక్టర్ నటుడు జగ్గయ్య ఒక ముఖ్యపాత్రను గెస్టుగా నటించడానికి అంగీకరించారు.ఈ చిత్రంలో శోభన్‌బాబు, లక్ష్మి, చంద్రకళ, రాజబాబు, ఆచార్య ఆత్రేయముఖ్య పాత్ర ధారులు. ఈ చిత్రానికి కె. ఎస్. ప్రకాశరావు దర్శకుడు. శ్రీ ఎం. ఎస్. రెడ్డి నిర్మించే యీ చిత్రం విజయాపిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది.

శతలాచార్య కొత్త చిత్రం

ముఖ నిర్మాత విజయలాచార్య తన పెట్టిన కొత్త చిత్రం షూటింగు యీనెల 18న ప్రారంభం అవుతుంది. ఇదేనెల 11 నుండి పాటల రికార్డింగు జరుగుతుంది. కె. వి. మహాదేవన్ సంగీత సారధి. ఈ చిత్రంలో ఎన్టీరామారావు, ఎన్వీరంగారావు, కృష్ణం రాజు, రాజబాబు, సత్యనారాయణ, జయలలిత, అంజలీదేవి, విజయలలిత ముఖ్య తారాగణం. మాటలను బొల్లిముంత, చాయను ఎస్. ఎస్. లాలీ నిర్వహిస్తున్నారు. దర్శకుడు నిర్మించే విజయవార్య గారే.

"అందరూ దొంగలే"

హిందీలో "విక్టోరియా 203" చిత్రం అమోఘ విజయాన్ని సాధించింది. ఆ కథను పల్లవి ప్రొడక్షన్స్ తెలుగులో నిర్మిస్తున్నారు. శంకర్‌మన్ కలర్‌లో నిర్మితమయ్యే యీ చిత్రానికిన్ని. జగపతి అధినేత శ్రీ వి.బి. రాజేంద్రప్రసాద్ డైరెక్ట్ చేస్తారు. ఈ చిత్రానికి ఎన్. వెంకటరత్నం ఛాయను, ఎస్. కృష్ణారావు కళను, మహాదేవన్ సంగీతాన్ని, భమిడిపాటి రచనను, నిర్వహిస్తారు. ముఖ్య పాత్రలను శోభన్, ఎన్వీరంగారావు, నాగభూషణం, లక్ష్మి పోషిస్తారు. అన్నపూర్ణా విడుదల.

—శ్రీనివాస్

హోటల్‌లో ఇడ్లీలు, పూరీలు తిన్నవారికి వాంతులు, బేడులు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ నూతన సభ్యులు

తిరుపతి, జూన్ 12: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్‌కు పట్టభద్రుల నియోజకవర్గంనుండి క్రింది 16 మంది ఎన్నికైనారు: శ్రీయుతులు ఎం.బలరామిరెడ్డి, టి. వేణుగోపాలరెడ్డి, పి.యల్.నారాయణరెడ్డి, జి. వి. శేషఫణి, కె. రామచంద్రనాయుడు, ఎ. ఈశ్వరరెడ్డి, టి. శ్రీరామిరెడ్డి : సి.ఎం.విజయశంకరన్, ఎం. సుబ్రహ్మణ్యం రెడ్డి, బి. చెన్నకేశవరెడ్డి, బి. కేశవరెడ్డి, పి. జతీంద్రనాథ్ బాబు, పి. నరసింహారెడ్డి, కె. పి. నారాయణ, ఎం. కృష్ణారెడ్డి, బి. పి. మాధవ నాయుడు.

హైదరాబాద్ - లక్నో మధ్య వారానికి ఒకసారి స్లీపర్ కోచ్

దక్షిణ మధ్య రైల్వేచే జూలైనెలలో ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12 : హైదరాబాద్— లక్నో మధ్య జూలై నెలనుంచీ, వారానికి ఒకసారి నడిచే ఫస్టు— కమ్— థర్డ్ క్లాస్ స్లీపర్ కోచ్‌ని దక్షిణ మధ్య రైల్వే ప్రవేశపెడుతున్నది. హైదరాబాద్‌లో ఈ కోచ్‌ని బుధవారాలలో నెం.21న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌కు చేర్చుతారు,ఆ కోచ్ రూన్సీవరకు వెళ్లిన మీదట నెం. 21 నుంచి విడదీసి అక్కడ నుంచి నెం. 105 డవునుకు కల్పుతారు, జులై 4 బుధవారం మొదలుకొని ఈ కోచ్‌ని హైదరాబాద్ నుంచి నడపడం ప్రారంభిస్తారు. లక్నోనుంచి ఈ కోచ్‌ను శనివారాలలో నడుపుతారు ఇది జులై 7 శనివారంనుంచీ ప్రారంభం అవుతుంది. లక్నోలో ఈ కోచ్‌ని నెం. 106 అప్ ట్రెయినుకు చేర్చుతారు, రూన్సీ చేరాక, నెం. 22 హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు చేర్చుతారు.

మద్రాసు— లక్నో మధ్య బుధవారం, శనివారాలలో నడుపబడే స్లీపర్ కోచ్ స్థానే ఈ స్లీపర్ కోచ్ ప్రవేశపెడుతున్నారు.

దీని ఫలితంగా, ఇప్పుడు మద్రాసు— లక్నో మధ్య మూడు రోజులు నడపబడే ఫస్ట్— కమ్— థర్డ్ క్లాస్ స్లీపర్ కోచ్ వారానికి రెండు రోజులు మాత్రమే నడుపబడుతుంది.

స్వంత ఇంట్లో నౌకరైన కుమార్తె

న్యూఢిల్లీ, జూన్ 12: తండ్రితో కలిసి వుండడానికిగాను కూలీగా తన స్వంతయింట్లోనే నౌకరుగా ఉండవలసిన పరిస్థితి దక్షిణాఫ్రికాలో— జాతి విచక్షణ విధానం ధర్మమనా లని— ఏర్పడింది

జాతి విచక్షణ శాసనం క్రింద కుమార్తెను(ఒక ఆఫ్రికన్ లెగ) బంటు జాతికి చెందిన వ్యక్తిగా నిర్ణయించారు, కాగా ఆమె తండ్రి శ్రీనదిన్ సన్ పుహాల్యానాను నల్లజాతివ్యక్తిగా నిర్ణయించారు

తన కుమార్తె తనతోబాటు ఉండేందుకు గానుఆమెను నౌకరుగాపెట్టుకోదలచానని తండ్రి ప్రకటించారు

దక్షిణాఫ్రికా నారందరూ గుర్తింపు కార్డులు పొంద వలసి వుంటుంది 18 సంవత్సరాల వయస్సుగల కుమారి కార్‌స్టెన్స్ మహాల్యానా కార్డుకోసం దరఖాస్తు చేయగా నిమ్నబంటుజాతికి చెందినదానిగావర్గీకరించడతిచానిలుంటే రంగిన వ్యవహారాల కార్యదర్శి జవాబిచ్చారు అంటే ఆమె నల్లజాతికి చెందినదని ఆజాలికి చెందిన నలుగురు పురుషులు అఫిడవిట్‌లు యిస్తే నిక్షేపం పురుషరీతిలోస్తానని లలంబ చెప్పారు అలా సంపినా అనే ఆఫ్రికన్ నాటి నర్తకిరించబడింది

అబ్జర్వర్ న్యూస్ ఈ వివరాలు ప్రకటించింది

దరిశి తాలూకాలో తీవ్ర క్షామ పరిస్థితులు

శాసనసభ్యుడు డి. రాజగోపాలరెడ్డి విజ్ఞప్తి

దరిశి, జూన్ 12: దరిశి శాసన సభ్యుడు శ్రీ డి. రాజగోపాలరెడ్డి ఒక ప్రకటనలో ఇలా తెలిపారు.:

"దరిశి తాలూకాలో మంచి నీటి కొరత ఎక్కువగా యున్నది. పశువులకు మేత లేదు. ప్రజలు తిండిగింజలకు నానా బాధ పడుచున్నారు. ప్రజలు ప్రస్తుతము తాలూకాలో యేర్పడిన క్షామ పరిస్థితిని ఎదుర్కోనుటకు శక్తి లేక యితర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారు. ఇది ఇలా వుండగా ప్రభుత్వం వారు కొన్ని వసూళ్ళు బలవంతన చేస్తున్నారు. కొన్ని చెల్లించలేని రైతులను జప్తులు చేస్తున్నారు. ప్రస్తుతము యీ క్లిష్ట పరిస్థితులలో కొన్ని వసూలు వెంటనే ఆపివేసి కొన్ని రెమిషన్ యిచ్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఎంతైనా యున్నది. తాలటకాలో ప్రజానీకానికి పనిబాటలు బొత్తిగా లేవు. ప్రభుత్వము యీ స్థితిలో కరువు పనులు కల్పించి వారి ప్రాణాలు కాపాడవలసియున్నది. తాలూకాలో వున్న చెరువులు రోడ్డు చాలా భాగము మరమ్మత్తులు లేక పాడై పోయియున్నవి. వాటినన్నింటినీ కరువు పనుల క్రింద తీసుకొని పూర్తి చేయడము ముఖ్య అవసరం.

దరిశి తాలూకాలో నాల్గు సంవత్సరముల నుండి ప్రజలు కరువుతో బాధపడుచున్నారు దరిశి తాలూకాను కరువు బాధనుండి తప్పించాలంటే గుండకమ్మ నది మీద కడుతున్న అక్విడక్టును వెంటనే పూర్తి చేసి నాగార్జున సాగర్ నీటిని అందించి నట్లయితే యీ తాలూకా కరువు తీరిపోతుంది. కనుక ఎక్కువ నిధులు కేటాయించి నాగార్జునసాగరు కాలువల పనులు, అక్విడక్టు పని వెంటనే పూర్తి చేయటలి.

తాలటకాలో మంచినీరు దొరకక ప్రజలు అనేక విధములైన యిబ్బందులకు గురియగుచున్నారు. కొన్ని గ్రామాలలో ఒక మైలు దూరము వెళ్లి మంచి నీరు తెచ్చ వలసి వస్తున్నారు దాదాపు తాలూకాలోని అన్ని గ్రామాలలో నీటి ఎద్దడి యున్నది. తగినన్ని బోరు పాయింట్లు వేసి ప్రభుత్వము నీటి ఎద్దడి తీర్చవలసియున్నది.

దరిశి తాలటకాలోమోటబావులు ఎక్కువ రైతులు మోట తోలించి పంటలను పండించాలంటే చాలా కష్ట మైన సమస్య. సెంట్రల్ గవర్నమెంటు వారు 50 లక్షల రూపాయలు ఖర్చుతో 45 గ్రామాలకు కరెంటు సప్లయి నిచ్చే కష్టూరు స్కీమును స్యాను చేసియున్నారు ఈ కరువు పరిస్థితులలో ఆ స్కీమునుప్రభుత్వము చేపట్టి పనులు ప్రారంభించినట్లయితే బీద ప్రజలకు జీవనోపాధి కలుగుతుంది. రైతుల బాధలు తీరుతాయి. కనుక వెంటనే ప్రభుత్వము యీ స్కీము చేపట్టి కరువు నివారణకు పూనుకోవలసిందిగా దరిశి శాసన సభ్యుడైన నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

—:o:—

రాపూరు నియోజకవర్గ గ్రామాల్లో చెరువుల మరమ్మతు

శాసన సభ్యుడు వెంకటరత్నం నాయుడు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 12 : రాపూరు నియోజకవర్గంలో గూడూరు, గాజులపాడు, వండ్లూరు, పాడేరు, ఎడ్లపల్లి, పంగిలి, కలుజాగంటి గ్రామాల చెర్వులు ఈ మధ్య వర్షాలకు తెగిపోయినందువల్ల వాటిని మరమ్మతు చేయించాలని, వీవూరు, దానిపల్లి, రామకూర్, తిరుమలపాడు, నెల్లూరు పథకాలు పూర్తి చేయాలనిశాసనసభ్యుడు శ్రీ ఎస్. వెంకటరత్నంనాయుడు గవర్నర్ శ్రీ బండూ భాయ్‌దేశాయ్‌కి ఇవాళ ఒక విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. దాచేరు, పోబలాయపల్లి, కంబాలపల్లి, పాడేరు గ్రామాల చెరువుల పథకాలు కూడా చేపట్టి పూర్తి చేయాలని ఆయన కోరారు.

క్షామ నివారణ పనులు పూర్తిగానివి పూర్తి చేయించాలని కోరారు. వర్షాలవల్ల జొన్న పంటపోయినందున కొమ్ముమాఫీ చేయాలని కోరారు. సామశిల ప్రాథమిక తీసుకోవాలని కోరారు.

చెల్లటూరు, లోచాం, పేరాం, రాజవల్లె, సుద్దమల్ల, లింగంపాలెం గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు పెట్టాలని కోరారు.

—:o:—

నాంపల్లి గ్రామానికి విద్యుత్ సప్లయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12: కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, కాళాపంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. శ్రీనివాసరావు, చీఫ్ ఇంజినీర్ (నిర్వహణ) శ్రీ ఎ. ఎల్. మోహన్ రావు, సూపర్ (ప్రాజెక్టు (కాశ్మీర్) చీఫ్ ఇంజినీర్ శ్రీ గోపాలరావు సభ్యుల జిల్లా దేవరకొండతాలూకా నాంపల్లి గ్రామంలో విద్యుదీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

500 వ్యవసాయదారులకు పారిశ్రామికాభివృద్ధి నిధ్రయాలు 2800 గృహ సర్వీసులకు, 280 వాణిజ్య సర్వీసు కనెక్షన్ సప్లయి చేయడానికి జిల్లాలో దేవరకొండ తాలూకాలో విద్యుత్ సప్లయి పంజూరు, మరి 50 [illegible] వారికిచ్చారు.

[illegible] తాలూకా [illegible] సప్లయి 24.3 [illegible] 48.6 [illegible]

మెసర్స్ క్రిషి రసాయన్

23/24, రాధాబజారు, కలకత్తా—1

వారు తమచే ఉత్పత్తిచేయబడిన అన్ని రకములైన ఇన్‌సెక్టిసైడ్స్ / పెస్టిసైడ్సు ఉత్పత్తులను విక్రయించుటకు

కళాశాల అధ్యాపకులకు శిక్షణ పథకం: సరీన్ ప్రకటన

హైదరాబాదు, జూన్ 12: జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలలోను యువఅధ్యాపకులకు విద్యాబోధన పద్ధతులో శిక్షణ యివ్వటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకశిక్షణ పథకాన్ని ప్రారంభించింది.

ఈ విషయంలో రాష్ట్ర విద్యాపీఠాలు ఒక సంవత్సరం నుండి ఆలోచిస్తున్నవని ఉపాధ్యాయులు మాత్రమే శిక్షణ యిచ్చే రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థలో కళాశాలవిభాగాన్ని ప్రారంభించటానికి నిర్ణయించినట్లు రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ నిన్న విశేషకుల సమావేశంలో పేర్కొన్నారు.

కళాశాల అధ్యాపకులకు ఇటువంటిశిక్షణ కార్యక్రమం దేశంలో యిదే ప్రథమం అవుతుందని ఆయన తెలిపారు.

ఈ కోర్సులు ఈ ఏడాది జూలై నెలలోగాని ఆగస్టు నెలలోగాని ప్రారంభ మవుతాయని ఆయన తెలిపారు.

గ్రంథాలయసుంకం ఐ కా యి లు

రాష్ట్రప్రభుత్వం ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12: గ్రంథాలయ సుంకం చెల్లింపు విషయంలో స్థానిక సంస్థలు పంచాయితీరాజు సంస్థలు ఉదాసీన వైఖరితో వుండడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన చెందుతున్నది. ఈ సంస్థలు గ్రంథాలయ సుంకాన్నివసూలుచేస్తున్నట్టు పత్రికలలోపాటు మీటింగులలోనూ గ్రంథాలయ సుంకాన్ని చెల్లించనందు వల్ల తాలూకా ముఖ్యపట్టణాలలోను, గ్రామాలలోను గ్రంథాలయాలను నిర్వహించడం కష్టమని అధికారప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

స్థానిక సంస్థలు గ్రంథాలయాలకు గత యేడాదిలో ఈ సుంకం క్రింద రు. 25 లక్షలు మాత్రమే చెల్లించినవని, ఇదేమొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటులు ఇచ్చినదని ఆయన తెలిపారు. ఈ సంస్థలు రు. 50 లక్షల సుంకం చెల్లించవలసి వున్నదన్నారు.

గుంటూరు, విజయవాడ, వరంగల్, తిరుపతి, నైజాగ్‌లలోని ఆయిదు ప్రాంతీయ గ్రంథాలయాలలోను వివిధ అంశాలపై 75 వేల గ్రంథాలు వున్నవని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని స్టేట్‌సెంట్రల్ లైబ్రరీలో ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, తెలుగు, మరాఠీ, కన్నడ, పెర్షియన్, అరబిక్ భాషలకు చెందిన రెండు లక్షల గ్రంథాలు కలవని, వీలైనన్ని సంచార గ్రంథాలయాలకి 18 వేల పుస్తకాలు కలవని ఈ ప్రతినిధి పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో దిన, వార, మాస పత్రికలు సహా వివిధ భాషలకు చెందిన 338 వార్తాపత్రికలు కలవన్నారు. గతయేడాదిలో ఈ లైబ్రరికి రు. 4.5లక్షలు ఖర్చుచేశారు. దీనిలో రు.66 వేలు వెచ్చించి కొత్త గ్రంథాలు కొన్నారు. 1973—74 లో లక్ష రూపాయల విలువ గల గ్రంథాలు కొనవలసివచ్చు.

పంత్‌తో వేర్పాటు ఆంధ్ర కాంగ్రెస్ నాయకుల సమావేశం

హైదరాబాదు, జూన్ 12: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో పంత్ప్రదేశ్ పులకోసం మొన్న కోయిలకుంట్లవెళ్లినఆంధ్ర వేర్పాటువాద నాయకులు శ్రీయుతులు కృష్ణమూర్తి నాయుడు, సూర్యనారాయణరాజు, ఎం. ఆర్. అప్పారావు నిన్న మధ్యాహ్నం ఇక్కడకు తిరిగివచ్చారు. ఆ తరువాత వారు ఇక్కడ కార్యాచరణ సమితిలోని ఇతర సభ్యులను కలుసుకొన్నారు. వారు కేంద్రహోంశాఖమంత్రి శ్రీ పంత్‌ను వేటి మధ్యాహ్నం కలుసుకోగలరని భావిస్తున్నారు.

సమైక్యవాదుల వర్గాలు, వేర్పాటువాదుల వర్గాలు తమలో తాము సంప్రదింపులను నిన్న కూడా కొనసాగించాయి.

శ్రీయుతులు జలగం వెంగళరావు, నరసారెడ్డి, పాయగీహారి, ప్రభాకరరెడ్డి ప్రభృతులు వేరు శ్రీ పంత్‌ను కలుసుకున్నప్పుడు తమ పూర్వాభిప్రాయాలను పునరుద్ఘాటించినట్లు తెలిసింది.

ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య భావ సమైక్యతకు అడ్డుగా ఉన్న వాటిని తొలగించాలని తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లుతో పాటు వీరు ఇటీవల ఒక ప్రకటన చేశారు.

పంత్ రాక: ఇస్మాయిల్ హర్షం

హైదరాబాదు, జూన్ 12: రాష్ట్ర సంక్షోభ పరిష్కారానికి ఒక ఒప్పందంకుదుర్చుకొనటానికి యిప్పుడు వాతావరణం అనుకూలంగా ఉన్నందున వివిధ వర్గాలలో చర్చలకై ఒక కేంద్ర నాయకుడిని పంపిస్తే తమ ప్రతిపాదనను కేంద్రం ఆమోదించినందుకు తాము హర్షిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెసు సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వేర్పాటువాదులు, సమైక్యవాదులుఅయిన కాంగ్రెసువారంతా శ్రీ పంత్‌కు సహకారాన్ని అందజేయవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు

ఢిల్లీలో కేంద్ర నాయకులతో చర్చలు జరిపి శ్రీ ఇస్మాయిల్ నిన్న యిచ్చటకుమరొకసారి ఇరుప్రాంతాలకు చెందిన కాంగ్రెసు పార్టీలోని వేర్పాటువాదులు, సమైక్యవాదులతో ఎడతెరపి లేకుండా చర్చలు జరుపుతున్నట్లు ఆంధ్ర పత్రికా ప్రతినిధి తెలియ జేస్తున్నారు.

---:o:---

వర్షాల కోసం నిరశనవ్రతం

హైదరాబాద్, జూన్ 12: మంచి వర్షాల కోసం, లోక కళ్యాణం కోసం గత 19 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న జ్యోతిష శాస్త్రవేత్త శ్రీ జి.ఎస్. అనంతపాదితాయా చాలా బలహీనంగా వున్నారని నిన్న ఆయన పరీక్షించిన వైద్యులు ప్రకటించారు.

శ్రీ పాదితాయా 20పౌనులబరువు కోల్పోయారు. నిరశన వ్రతాన్ని విరమించేయ వలసిందిగా వైద్యులు ఆయనకు సలహాఇచ్చారు. కాని మంగళవారంతో జలపాన కొనసాగించవలసిందే ఆయన నిశ్చయించుకొన్నారు.

బీహార్ కాంగ్రెస్ నాయకత్వం త్వరలో మార్పు

న్యూఢిల్లీ, జూన్ 12: మెజారిటీ మద్దతును కోల్పోయినట్లు చెప్పబడుతున్నబీహారు ముఖ్యమంత్రి శ్రీ కేదారపాండే స్థానే ముఖ్యమంత్రి పదవికి "బయటివారు" ఎవరైనా ఎన్నికయ్యే అవకాశాలు కనిపించటంలేదు.

బీహారు ముఖ్యమంత్రి పదవికి తరచుగా కేంద్రమంత్రి శ్రీ లలితనారాయణ్‌మిశ్రా, శ్రీ భోలాపాస్వాన్‌శాస్త్రి పేర్లు వినిపిస్తున్నప్పటికి వారిరువురు కూడా రాష్ట్ర రాజకీయాలకు తిరిగి రావటానికి యిష్టపడటంలేదు.

శ్రీ మిశ్రాను బలపరిచే వారిలో కొందరు శ్రీ జగ్జీవన్‌రాంపేరు ముఖ్యమంత్రి పదవికి సూచించినట్లు తెలుస్తున్నది.

పైగా కేంద్రం ముఖ్యమంత్రులను నియమించటమనే పద్ధతి విఫలమయిందని ఇచ్చట అగ్ర నాయకులలో ఒక అభిప్రాయం ఏర్పడింది. శాసనసభా పక్ష నాయకుని ఎన్నిక శాసన సభ్యులకే వదిలి వేయటం మంచిదని భావిస్తున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకరదయాల్ శర్మ నిన్న శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, శ్రీఎల్. ఎన్. మిశ్రాలతో చర్చలు జరిపారు. కాని ఏటువంటి ఏకాభిప్రాయం కుదరలేదు.

శ్రీ కేదారపాండే నేడు ఇక్కడకు వస్తున్నారు. ఆయన వచ్చాక ఒకనిర్ణయంజరగుతుంది.

పాట్నా వెళ్లి తిరిగి వచ్చిన ఎ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీపతి మిశ్రకతం చర్చ ప్రశేఖర్ తమ అభిప్రాయాన్ని కాంగ్రెస్ అధ్యక్షునికి వివరించారు. శ్రీ కేదారపాండే నాయకత్వాన్ని మెజారిటీ కాంగ్రెసు శాసనసభ్యులు ప్రతిఘటిస్తున్నట్లు అవిశ అభిప్రాయవర్గానికి వివరించారు.

రాష్ట్ర శాసన సభ సమావేశం జూన్ 18 నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా నాయకత్వ సమస్యపై వెంటనేనిర్ణయం చేయవలసిన అవసరం ఉన్నది. శాసనసభ ప్రారంభ నైన మరునటి రోజునే కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించే అవిశ్వాస తీర్మానంపై చర్చ జరుగవలసి ఉన్నది. అతీర్మానంపై వోటింగ్‌లో పాల్గొనబోమని అనేక మంది కాంగ్రెసు శాసనసభ్యులు బెదిరించారు.

పత్యర్థి వర్గాలకు కాంగ్రెసు అధిష్టాన వర్గం ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, జూన్ 12: గుజరాత్ రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో ఐక్యతత్వాన్ని పునరుద్ధరించటానికై వివిధ ప్రత్యర్థివర్గాల నాయకులకు కాంగ్రెసు అధిష్టాన వర్గం కొన్ని స్పష్టమైన ప్రతిపాదనలను పంపినట్లు తెలుస్తున్నది.

దేశీయవహారాల మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడల్లా పి. పి. సి. అధ్యక్షుడు శ్రీ జనాభాయ్ విరాజ్జా నాయకత్వాన గల అధికార వర్గంతోను, ఇద్దరు మంత్రులు శ్రీ కాంతిలాల్ గియా, శ్రీ చిమన్‌లాల్ పటేల్‌ల నాయకత్వంలో గల తిరుగుబాటు వర్గంతోనూ చర్చలు జరిపినపుడు అధిష్టానవర్గం ప్రతిపాదనలను వారికి అందజేసినట్లుతెలుస్తున్నది.

రాష్ట్ర కాంగ్రెసు లోని యిరు వర్గాల మధ్య రాజీ కుదర్చటానికి కృషి జరుపుతున్న తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా కూడా నేడు వివిధ నాయకులతో చర్చలు జరిపారు.

అధిష్టాన వర్గం ప్రతిపాదనలేమిటో వెంటనే తెలియరాలేదు. అయితే పార్టీనాయకత్వంలో మార్పు ఒక్కటే పరిష్కారమార్గమని తిరుగుబాటు దారులు స్పష్టంగా విన్నవించినట్లు తెలుస్తున్నది.

తిరుగుబాటుదారుల ప్రతినిధి శ్రీ మాధవ లాల్‌షా(ఎం. ఎల్. ఎ.) నేడు పరిశీలకుల సమావేశంలో ప్రసంగిస్తూ అధిక సంఖ్యాక ఎం. ఎల్. ఎ. లు రాష్ట్ర నాయకత్వాన్ని మార్చాలని కోరుతున్నారని పేర్కొన్నారు. 139 కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. లలో 85 మంది తిరుగుబాటు వర్గం లో గలరని అన్నారు.

33 మంది హైకోర్టు న్యాయవాదుల విజ్ఞప్తి

ముల్కీ, ప్రత్యేక బడ్జెట్, ప్రాంతీయసంఘం రద్దు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 12: ఆంధ్రప్రదేశ్‌హైకోర్టుకు చెందిన 33మందిన్యాయవాదులు ఇవ్వాళ ఒక ప్రకటనలో సమైక్యతకు ఆటంకాలైన ఉద్రేక కారకాలైన ప్రాంతీయ సంఘము, ప్రత్యేక బడ్జెట్, ముల్కీ నిబంధనలు అసంగతాలని, వాటి స్థానే తెలంగాణా వెనుకబడినతనాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంత ప్రజల అనుమానాన్ని తీర్చడానికి తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ప్రాంతీయ సంఘం స్థానే చట్టబద్ధమైన అభివృద్ధి మండలి రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలన్నిటికి ఉపయోగపడేట్టు చేయాలని వారు కోరారు.

ఇది రాజకీయేతరంగా ప్రధాన కార్యదర్శి అధ్యక్షులుగా, జిల్లా కలెక్టర్లు సభ్యులుగా ఇది ఏర్పడాలన్నారు. తాలూకాను ప్రాతిపదికగా తీసుకొని ఆర్థిక, విద్యాసౌకర్యాల లోటుపాటులను నిర్ణయించాలని కేంద్రం అభివృద్ధి పథకాల అమలుకు ద్రవ్యాన్ని మంజూరు చేయాలని కోరారు. ఈ మండలి రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆధ్వర్యానగాక కేంద్ర ప్రభుత్వం యొక్క అజమాయిషీలో ఉండాలని సూచించారు.

వారు ఇంకా యిలా చెప్పారు:

"నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు వారు సంఘం సిఫారసు ప్రకారం జిల్లాస్థాయిలో ఉద్యోగాలు ఎన్నిక జరిగేట్టు అధికార వికేంద్రీకరణ జరగాలి. రాజధానిలో విద్యావంతులందరిలో ప్రతిభను అనుసరించి పక్షపాతం లేకుండా ప్రవేశం అభించాలి. రాష్ట్రానికి సంబంధించిన సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలలో ఉద్యోగులను ప్రతిభపై తీసుకోవాలి. సర్వీసుకమిషన్ ఏర్పాట్లు విస్తృతికంగా ఉండేట్టు చూడాలి.

ప్రభుత్వం యొక్క, కార్పొరేషన్లయొక్క వ్యవస్థల్లో నెలకు రు 500 పైచే ఉద్యోగాలకు స్థానికులకు వేసుకోవాలి.

ఆపై ఉద్యోగాలకు కూడా తగినవారుఉంటే రాష్ట్ర ప్రజలకే ఇవ్వాలి. వ్యక్తి స్వామ్య రంగంలో కూడా స్థానికులకే ఉద్యోగాలివ్వాలి. ఉద్యోగులంతా ప్రాంతీయ దురభిమానానికి లోనుకాకుండా నిష్పక్షికంగా పరిపాలించేటట్లు సూచనలు ఇవ్వాలి."

ఈ ప్రకటనపై సర్వశ్రీ పి. మల్లారెడ్డి, ఎన్. నరసింగరావు, వేదాంతరావు, ఎన్. ఎల్. చెన్నకేశవరావు, సి. సీతారామయ్య, సి. అర్జున రావు, వేదుల జగన్నాథరావు, జి. భాస్కరరావు, ఎన్. రామచంద్రరావు, దశరథరామయ్య, పి. పూర్ణయ్య, పి. నాగశేషయ్య, ఎస్. రామమూర్తి, మహ్మద్ ముకరముద్దీన్, ఎం. శ్రీనివాసరావు, సయీదుద్దీన్‌ఫరూకీ, రాజశేఖరరెడ్డి, మిస్ సి. సుశీలాదేవి, మిస్. కె. సరళాదేవి, ఎల్లారెడ్డి సుబ్రమణ్యాలు, జె. వి. సూర్యనారాయణ, ఎం. ఎస్. రావు, ఎ. లక్ష్మీనరావు, బి. శ్రీనివాస మూర్తి, కె. ఎస్. బాబా, ఎం. బి. రామశర్మ, వై. బి. నారాయణ, ఎ.ఎం. శ్రీనివాసరంగాచారి, జె. ఈశ్వరప్రసాద్, ఎ. సి. లక్ష్మీనారాయణ సంతకాలు చేశారు.

బంగారం వ్యాపారం జాతీయం చేయాలి

స్వర్ణకారుల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 12: బంగారం దొంగరవాణా, అక్రమ నిల్వలను అరికట్టి, దాని ధరలను తగ్గించడంలో తోడ్పడడానికి గాను బంగారం వర్తకం జాతీయం చేయాలని స్వర్ణకారుల సంఘం విజ్ఞప్తి చేసింది.

ఈ సంఘం రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర ఆర్థిక మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు పంపుకున్న ఒక వినతి పత్రంలో జాతీయం చేయబడిన బ్యాంకుల ద్వారా బంగారం వ్యాపారం క్రమబద్ధం చేయాలని కోరింది. కనీసంబాటికి 500 గ్రాముల బంగారం మించి వుండరాదని పరిమితివిధించాలనికూడా కోరింది.

సమైక్య రాష్ట్రం కొనసాగించుటకు కేంద్రం ఎత్తులు:

కాంగ్రెసు వేర్పాటు వాదులకు జూపూడి, కొమరగిరి హెచ్చరిక

విజయవాడ, జూన్ 12: రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రం ఆత్రంగా ఉన్నదని శ్రీ రాజమల్లు చేసిన ప్రకటనసుగాని, శ్రీ కె. వి. పంత్ హైదరాబాద్‌కు హడావిడిగా రావటంలోని విశేషంగాని, శ్రీ కొత్తరామురామయ్య కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో జరుపనున్న పర్యటన అంతరార్థం గానీ అర్థం చేసుకోలేనంత అవివేకులుగాదు ఆంధ్రులు అని జై ఆంధ్ర ఫ్రంటు అధ్యక్షులు శ్రీ జూపూడియజ్ఞనారాయణ, కార్యదర్శి శ్రీ కె. కృష్ణమోహనరావు వేడోక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సమైక్య రాష్ట్రపరిధిలో సమగ్రమైన ఒక పథకాన్ని అనుసరించి వ్యవహరించటానికి ఇటు సమైక్యవాదులైన కాంగ్రెస్ వారినీ, ప్రత్యేక రాష్ట్రవాదులైన కాంగ్రెసు వారినీ ఒక తాటిపై నడిపించే ఉద్దేశ్యంతోటే శ్రీ పంత్ హైదరాబాద్ పర్యటన జరుపుతున్నారనటంలో ఏ మాత్రం సందేహం లేదుఅని వారు పేర్కొన్నారు.

జై ఆంధ్రకు సమైక్య రాష్ట్రం అంటూ శ్రీ రాజమల్లు చేసినట్టు ప్రతిపాదన తెలంగాణాలోని సమైక్య వాదులకు నచ్చలేదు. కొన్ని షరతులతో సమైక్య రాష్ట్రం ఉండాలని శ్రీ వి. నరసింహారావు ప్రతిపాదన ఆంధ్రకాంగ్రెసు నాయకులలోని చాలా మంది సమైక్యవాదులు త్రోసిపుచ్చారు. దీనిబట్టి సమైక్య వాదుల్లోనే ఏకాభిప్రాయంలేదని వెల్లడవుతున్నది. ఈస్థితిలో ఇంకా తాము సమైక్య రాష్ట్రాన్ని కొనసాగించగలమని కేంద్రం భావించటం పట్టి తలతిక్క మాత్రమే అవుతుంది.

ప్రధానమంత్రి కటాక్షవీక్షణాలు, సద్భావం పొందాలని, ఆ విధంగా పదవుల సంపాదించాలనీ తహతహలాడుతూ, శ్రీ రాజమల్లు, శ్రీ వెంగళరావు, శ్రీ పి. వి. నరసింహారావు అసహ్యంగా ఒకరితో ఒకరు పోటీపడుతున్నారు.

ఇది తెలంగాణా ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టటమే అవుతుంది. నిజంగా రెండు ప్రాంతాలనూ అభివృద్ధి చెయ్యాలనీ కేంద్రానికి ఆకాంక్ష వుంటే, అందుకు ఏకైక పరిష్కారం ఆంధ్రరాష్ట్రం, తెలంగాణా రాష్ట్రం అని రెండుగా ఆంధ్ర ప్రదేశ్‌ను విభజించుటయే మార్గం. ఇందుకు భిన్నమైనది ఉభయ ప్రాంతీయులకు ఆమోదనీయం కాజాలదని నిర్ధారణగా చెపుతున్నాము.

కాంగ్రెసువాదులనోరుమూసి, సమైక్య రాష్ట్రములో ప్రభుత్వం ఏర్పాటు చేయటం ద్వారా సమస్య పరిష్కరించటానికి వీలవుతుందని కేంద్రం భావిస్తే, అట్టిప్రయత్నం వలన లాభం వుండదనీ, ప్రజలు అట్టి ప్రభుత్వాన్ని తొందరలోనే త్రోసివేయగలరనీ వారు పేర్కొన్నారు.

కాంగ్రెసు వేర్పాటువాద నాయకులు కేంద్రం చేసే మోసంలోపడి, వేర్పాటు వాదాన్ని వదలివేస్తే ఆంధ్రప్రజలు గానీ, తెలంగాణా ప్రజలు గానీ వారిని క్షమించరు. వారికి భవిష్యత్తు ఏమీ వుండదని కూడా తెలుసుకోవచ్చు.

కేంద్రం తక్షణమే రాష్ట్రమును రెండు రాష్ట్రాలుగా విడగొట్టుతున్నట్లు ప్రకటించాలి లేదా అసెంబ్లీని రద్దుచేసి, రాష్ట్రపతిపాలన సమయంలోనే మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలి. ఆ విధంగా మాత్రమే రెండు ప్రాంతాల్లో ప్రశాంత పరిస్థితి నెలకొనగలదు. ఇతర మార్గాలేవయినా సరే, ఇతుకులబొంత పరిష్కారం మాత్రమే కాగలవు. తత్ఫలితంగా కొత్త బెడదలు తలెత్తగలవు అని వారు పేర్కొన్నారు.

గుజరాత్ కాంగ్రెసులో ఐకమత్యం సాధన

ఉదయపూరులో జనసంఘ సభ్యులపై బాష్పవాయువు

జైపూర్, జూన్ 12: ఉదయపూరులో 144వ సెక్షన్ అమ్మలాంటి కలెక్టర్లను ధిక్కరించి ప్రదర్శనలు జరిపిన జనసంఘం కార్యకర్తలను పోలీసులు నేడు లాఠీచార్జి జరిపి బాష్పవాయువు ప్రయోగించారు.

మాజీ శాసన సభ్యుడు శ్రీ జోగసింగ్, ఉదయపూరు జనసంఘం నిర్మాణ కార్యదర్శి శ్రీ కేవ్రోకిశోర్‌లతో సహా 61 మంది కార్యకర్తలను అరెస్టు చేశారు.

రాష్ట్ర శాసనసభలో జనసంఘం ఉపనాయకులు శ్రీ భైరోసింగ్ శాస్త్రిని వైద్య విద్యార్థులు అడ్డగించారు. కొన్నిచోట్ల ఉదయపూర్ బంద్ జరుగుతున్నదని పిలుపునిచ్చారు. ఎల్లప్రదేశంలో దుకాణాలన్నీ మూసివేశారు.

విద్యుచ్ఛక్తి పరిస్థితి జూన్ నెలాఖరు నాటికి మెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 12: ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలలో విద్యుత్ శక్తి పరిస్థితి ఈ నెలాఖరు నాటికి మెరుగుపడగలదని భావిస్తున్నారు. వర్షాలు ప్రారంభం కావడంవల్ల ఈ ప్రాంతాలలోని జలవిద్యుత్ కేంద్రాలు ఆధారపడుతున్న రిజర్వాయర్లలో నీటిమట్టం పెరుగుతోంది. దీని మూలంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పరిస్థితి మెరుగు కావచ్చుననుకొంటున్నారు.

తారాపూర్ అణువిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి పెరిగినందువల్ల గుజరాత్, మహారాష్ట్రకు రోజుకు రెండు మెగావాట్లు విద్యుచ్ఛక్తిని సరఫరాచేయడంకొనసాగిస్తుంది.

---:o:---

డి. ఎం. కె. నుండి రాజ్యసభ సభ్యుని రా జీ నా మా

నాగర్‌కోయిల్, జూన్ 12: తాను డి. ఎం. కె. నుండి రాజీనామా చేసినట్టు, రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎం. పి. జాన్ నిన్న ప్రకటించారు.

ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తాను,మరోఇద్దరు డి.ఎం.కె.శాసనసభ్యులు శ్రీ అళాడి అరుణ, శ్రీ నంబియాలతో డి. ఎం. కె.నాయకత్వానికి వ్రాసిన లేఖలో కరుణానిధి మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరామని పేర్కొన్నారు.

---:o:---

కోస్తా ఆంధ్రలో భారీ వర్షాలు

పూనా, జూన్ 12: రాబోవు 48 గంటల లోపలో కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లో కొన్నిచోట్ల భారీ వర్షాలు పడే అవకాశాలు వున్నాయి.

ఆర్. టి. సి బస్సులో నేరాలు: జనరల్ మేనేజర్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 12: రోడ్డురవాణా బస్సులలో టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయటం, బస్సు కదులుతుండగా ఎక్కటం, దిగటం, బస్సులలో అసభ్యంగా ప్రవర్తించటం యివన్నీ మోటారు వాహనాల నిబంధనలప్రకారం శిక్షార్హమైన నేరాలనీ, వీటికి 300రూపాయల వరకు జరిమానా వేయటానికి అవకాశం ఉన్నదనీ రోడ్డురవాణా సంస్థ జనరల్ మేనేజరు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ప్రయాణికులు రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులు బస్సు ఎక్కగానే టిక్కెట్ యివ్వని టిక్కెట్లు తీసుకోవాలనీ, మధ్యలో కండక్టరు డ్రైవర్‌లనూ అధికారం గల ఏ అధికారి అడిగినా టిక్కెట్టు చూపించాలనీ, బస్సుదిగి వెళ్లేటప్పుడు టిక్కెట్టు తిరిగి యివ్వాలనీ ఆయన వివరించారు.

రోడ్డు రవాణా సంస్థ బస్సులలో చోటు చేసుకొంటున్నదని రాష్ట్ర ప్రభుత్వం రెండు సందర్భాల వ్యాయస్థానాలు ఏర్పాటు చేసింది, అని ఆయన తెలిపారు.

వివాహం

విజయవాడ, జూన్ 12: మాజీ శాసన సభ్యులు డా. టి. వి. ఎస్. కలవతిరావు రెండవ కుమారుడు డా. టి. వి. ఎ. సుబ్రహ్మణ్యశర్మ(ఎం. డి.)కు శ్రీ మహావర్స కోటేశ్వరరావు పంతులు పుత్రిక చి: సౌ: సుశీల (ఎం. ఎ.)కు మంచి తెల్లవారుజామున లక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో సైదాంతికంగా వివాహం జరిగింది. ఈవివాహ మహోత్సవానికి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రభృతి ప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

భారత చలన చిత్రం చూడాలని పాకిస్తాన్ సైనికుల తహ తహ

శ్రీనగర్, జూన్ 12: భారత దేశంలో తయారైన "పాకీజా" అనే హిందీ సినిమాను పూరిరంగంలో పాక్ ప్రాంతంలో గల పాకిస్తాన్ సైనికులు కోరి మరీ తిలకించిన ఉదంతం ఒకటి తెలిసింది.

పూరీ రంగంలో యిరు దేశాల సైనికాధికారులు అనేక సమస్యల గురించి సద్భావాలు పంచుకొంటున్న సమయంలో యీ మధ్య ఒక రోజున పాక్ సైన్యం తరఫున ఒక వింత కోరిక వచ్చింది. స్వర్గీయ మీనాకుమారి నటించిన చివరి చిత్రం "పాకీజా"ను చూడాలని తమ సైనికులు కుతూహలపడుతున్నట్లు పాక్ బ్రిగేడియర్ రహస్య పోస్ట్‌లో చెప్పారు.

భారత్ అధికారులు వెంటనే అంగీకరించారు. భారత భూభాగంలో ఒక కొండపై యీ సినిమా ప్రదర్శనకు ఏర్పాటు చేయగా పాక్ సైనికులు తమ భూభాగంలో వుండి— కొన్నిగజాల అవతలివుండి— సినిమాను అమితోత్సాహంతో తిలకించారు.

ఆర్. టి. సి బస్సులో నేరాలు: జనరల్ మేనేజర్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 12: రోడ్డురవాణా బస్సులలో టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయటం, బస్సు కదులుతుండగా ఎక్కటం, దిగటం, బస్సులలో అసభ్యంగా ప్రవర్తించటం యివన్నీ మోటారు వాహనాల నిబంధనలప్రకారం శిక్షార్హమైన నేరాలనీ, వీటికి 300రూపాయల వరకు జరిమానా వేయటానికి అవకాశం ఉన్నదనీ రోడ్డురవాణా సంస్థ జనరల్ మేనేజరు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ప్రయాణికులు రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులు బస్సు ఎక్కగానే టిక్కెట్ యివ్వని టిక్కెట్లు తీసుకోవాలనీ, మధ్యలో కండక్టరు డ్రైవర్‌లనూ అధికారం గల ఏ అధికారి అడిగినా టిక్కెట్టు చూపించాలనీ, బస్సుదిగి వెళ్లేటప్పుడు టిక్కెట్టు తిరిగి యివ్వాలనీ ఆయన వివరించారు.

రోడ్డు రవాణా సంస్థ బస్సులలో చోటు చేసుకొంటున్నదని రాష్ట్ర ప్రభుత్వం రెండు సందర్భాల వ్యాయస్థానాలు ఏర్పాటు చేసింది, అని ఆయన తెలిపారు.

డి. ఎం. కె. నుండి రాజ్యసభ సభ్యుని రా జీ నా మా

నాగర్‌కోయిల్, జూన్ 12: తాను డి. ఎం. కె. నుండి రాజీనామా చేసినట్టు, రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎం. పి. జాన్ నిన్న ప్రకటించారు.

ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తాను,మరోఇద్దరు డి.ఎం.కె.శాసనసభ్యులు శ్రీ అళాడి అరుణ, శ్రీ నంబియాలతో డి. ఎం. కె.నాయకత్వానికి వ్రాసిన లేఖలో కరుణానిధి మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరామని పేర్కొన్నారు.

---:o:---

విమాన ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 12: మే 31వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన బోయింగ్ విమాన ప్రమాదం గురించి ఢిల్లీ హైకోర్టుకు చెందిన న్యాయమూర్తి రాజేంద్ర సచార్ నిన్న తమ దర్యాప్తును సంబంధించిన ప్రాథమిక కృషిని ప్రారంభించారు.

ప్రమాద ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. క్షతగాత్రులు, మంటి పదార్థాలను తీసుకున్నారు. జూన్ 18వ తేదీ ఆయన సమగ్ర తమయిన దర్యాప్తును ప్రారంభిస్తారు.

న్యూయార్క్‌నుండి ఎ. డి. రాత్(బొంబాయి) కెప్టెన్ డి. బోస్(ఎయిర్ ఇండియా)బస్సులో మార్చి నవంబరు ఈ దర్యాప్తులో సహకరిస్తున్నారు.

ఉదయపూరులో జనసంఘ సభ్యులపై బాష్పవాయువు

జైపూర్, జూన్ 12: ఉదయపూరులో 144వ సెక్షన్ ఉల్లంఘించి కలెక్టర్లను ధిక్కరించి ప్రదర్శనలు జరిపిన జనసంఘం కార్యకర్తలను పోలీసులు నేడు లాఠీచార్జి జరిపి బాష్పవాయువు ప్రయోగించారు.

మాజీ శాసన సభ్యుడు శ్రీ జోగసింగ్, ఉదయపూరు జనసంఘం నిర్మాణ కార్యదర్శి శ్రీ కేవ్రోకిశోర్‌లతో సహా 61 మంది కార్యకర్తలను అరెస్టు చేశారు.

రాష్ట్ర శాసనసభలో జనసంఘం ఉపనాయకులు శ్రీ భైరోసింగ్ శాస్త్రిని వైద్య విద్యార్థులు అడ్డగించారు. కొన్నిచోట్ల ఉదయపూర్ బంద్ జరుగుతున్నదని పిలుపునిచ్చారు. ఎల్లప్రదేశంలో దుకాణాలన్నీ మూసివేశారు.



మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేపనముతో చికిత్సను పొందండి - శస్త్రచికిత్స అవసరములేదు!

Bensons-2141.72E

చర్మ వ్యాధులు — అతిమాత్ర వ్యాధి

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. జ్యేష్ఠ శు. త్రయోదశి: 1973 వ సం. జూన్ 13 బుధవారం. ఉదయం: శు. త్రయోదశి: రా. 9.07, విశాఖ రా. 5.48, వర్జ్యం: రా. 10.17 మొదలు 12.05 వరకు.

1973వ సం. జూన్ 14 గురువారం: గురు: శుద్ధ చతుర్దశి: రా. 11.32, అనూరాధ: రా 8.46, వర్జ్యం: రా. 3.05 మొదలు 4.53 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

బరులేయని యెువరించిన
సరవర యత్నియములు తవ పనులందెవరికి దా
పొరులకు పని పేయుటనిని
పరాయణుడు పరమ ధర్మపథములెన్నన్
(సుమతీశతకము)

శ్రీ ప్రమాదినామ సం. జ్యేష్ఠ శు. త్రయోదశి బుధవారం

మరొక పరిశీలకుని రాక

—— ః—

ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులని పరిశీలించటానికి కేంద్రం మంచి మరొకరు వచ్చారు. తాము నిర్దిష్టమయిన కార్యక్రమంతో రాలేదనీ, తమని కలుసుకోవాలనుకున్న వారందరూ కలుసుకోవచ్చునని కేంద్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ కె. వి. వంత్ అన్నారు. సమైక్యవాదులు ఆయనని కలుసుకుంటున్నారు. వేర్పాటువాదులలో కూడా చిందరో శ్రీ వంత్‌ని ఏపుడో ఒకప్పుడు కలుసుకుంటారని ఊహించవచ్చు. ఇప్పటిదాకా వెలువడిన కొన్ని వార్తలని బట్టి కేంద్రం వయసునుంచి పరిష్కారాన్ని విధించదనీ, రాష్ట్ర నాయకులు తమలో తాము సంప్రతించుకొని ఒక పరిష్కారానికి రావలసిందిగా శ్రీ వంత్ సూచించారని గ్రహించవచ్చు. ఆయన కాంగ్రెసు పార్టీకి చెందినవారుగానే హైదరాబాదుకి వచ్చారంటే అతిశయోక్తి కాదు. 1972 అక్టోబరులో సుప్రీం కోర్టు ముల్కీ నిబంధనలని గురించి తీర్పు ఇచ్చిన తరువాత ఆంధ్ర ప్రాంతంలో చెలరేగిన అసంతృప్తి పరిణామాలని కాంగ్రెసు వారెవరూ సరిగ్గా అర్థం చేసుకొనలేకపోయారంటే కూడా అతిశయోక్తి కాదు. ప్రజల భావాల తీవ్రతని గ్రహించిన తరువాత పేర్పాటువాదులయిన కాంగ్రెసువాదులెందరో. మొదట్లో ప్రధానమంత్రి పేర వెలువడిన పంచసూత్ర పథకాన్ని పొగడినవారే. ప్రత్యేకాంధ్రోద్యమం బాగా సాగుతున్న రోజులలో కాంగ్రెసు వదిలి వెళ్లిపోతామని హెచ్చరించినవారు ఆ ఉద్యమం అధికార బలాన్ని ఎదిరించలేక తగ్గిన తరువాత తమ ఉద్దేశాన్ని కొంతవరకయినా మార్చుకున్నట్లు తోస్తుంది. 'ఆంధ్ర సమస్య' కొందరు శాసనసభ్యులు, రాజకీయవాదులకి పరిమితమయిన సమస్య కాదు. అది తెలుగు ప్రజలకి సంబంధించిన సమస్య. ఒక రాష్ట్రం అన్న తరువాత ఆ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికీ విద్యాసౌకర్యం, ఉద్యోగాల విషయంలో సమానమయిన హక్కులు ఉండాలి. రాష్ట్రంలో వెనుకబడి ఉన్న చోట్ల అభివృద్ధి భారత దేశం అంతటి మీద, రాష్ట్రంలో ఉన్న వారందరి మీద ఉండే బాధ్యతే. రాష్ట్ర సమయికృతకి దీని పేర కొన్ని బేరాలు పెట్టడం ఆశ్చర్యకరంగా వేరుగా ఉంటుంది. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న వారు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకి చెందిన వారందరికీ కొన్ని ప్రాథమిక హక్కులు ఉంటాయని హామీ ఇవ్వలేకపోతున్నారు (ఇప్పటికీ కొందరు రాజకీయ వాదులు ఉద్యోగాల విషయంలో 'స్థానికుల'కి సంరక్షణలని గురించి మాట్లాడుతున్నారు. స్థానికులంటే ఎవరో తేల్చటం మరొక పెద్ద సమస్యగా రూపొందవచ్చు). ఇంతవరకు జరిగినదంతా పరిశీలించి చూసినట్లయితే తెలుగువారిచేత ఎన్నుకొనబడిన వారందరూ వారి భావాలని సరిగ్గా అర్థంచేసుకొనలేదనిపిస్తుంది. కాంగ్రెసు పార్టీ క్రమశిక్షణ వత్తిడిని కూడా లెక్కలోకి తీసుకుంటే 'ఆంధ్ర సమస్య పరిష్కారం' కోసం రాజకీయ వాదులు చేసుకొనగలిగిన వ్యయాలు కొత్త సమస్యల సృష్టికి తోడ్పడవచ్చు. రాజకీయవాదుల వత్తిడుల వలన ఏర్పడిన 'ఆంధ్ర సమస్య' పరిష్కారాన్ని తెలుగు ప్రజలకే వదిలివెయ్యటం మంచిది.

బలహీనవర్గాలకు మంజూరు అయే ధనం వారికి చేరని వైనం

చిత్తూరు జిల్లా బలహీన వర్గాల మహాసభలో చెంగల్రాయనాయుడు విమర్శ

చిత్తూరు, జూన్ 12: ప్రభుత్వం బలహీన వర్గాల సంక్షేమానికి మంజూరు చేస్తున్న ధనం వారికి చేరుగా చేరటంలేదని, ఇది తాలా విచారకరమని యం. యస్. ఆర్. టవున్ హాలులో జరిగిన చిత్తూరు జిల్లా హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాల మహాసభలో ప్రసంగిస్తూ మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్. పి. చెంగల్రాయనాయుడు విమర్శించారు.

దళిత వర్గాలలో ఇప్పటికీ 5 శాతం మించి అక్షరాస్యులు లేరని, వీరికి ఇచ్చే ఆర్థిక సహాయం ఒక కుచేలి ముందు ఇచ్చేట్లు చూస్తే, వారికి నష్టం జరుగదని చెంగల్రాయనాయుడు అన్నారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యావరణ సంఘ ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి శ్రీ దాసరి దరం సుబ్బస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని తాలూకాల నుండి వేయి మంది ప్రతినిధులు హాజరైనారు. తొలుత శ్రీ మునిస్వామి కాంగ్రెసు, జై ఆంధ్ర పతాకాలను ఆవిష్కరించారు.

ఈ రాజకీయ మహాసభకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ పి. నరసింహారెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ ఇ. వి. గోపాలరాజ, తొడెళ్లి నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీ ఇసి, గంగిరెడ్డి, తిరుపతి పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెంకటముని సెట్టి, శాసనమండలి సభ్యులు శ్రీ పి. రాజగోపాలనాయుడు, జిల్లా యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ టి. పి. గోవిందరాజులునాయుడు, శ్రీ డి. రఘుపతి, జిల్లా చర్మకారుల సంఘ అధ్యక్షుడు శ్రీ డి. మర్రయ్య, శ్రీ బి. పట్టాలి, సమితి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటప్పయ్యగుప్తా, ఎం. రంగన్న సత్యవేడు సమితి కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు శ్రీ బి. రామచంద్రారెడ్డి, శ్రీ డి. సి. బాబుల్‌రాజు, శ్రీ మాతి రాధాకృష్ణయ్య సెట్టి, జిల్లా కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి సి. హెచ్. సంతోషమ్మ, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యావరణ సంఘ కార్యదర్శి శ్రీ యస్. శ్రీహరి, చిత్తూరు సమితి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. శ్రీనివాసులు నాయుడు, తిరుపతి పట్టణ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. సుందరం, శ్రీ కె. సుభా ప్రభృతులు పాల్గొనారు.

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ పి. బాలప్ప ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. నరసింహారెడ్డి ప్రసంగిస్తూ వెనుకబడిన వర్గాల పేరుతో సమైక్యవాదులు చేస్తున్న ప్రచారాలను విమర్శించారు.

స్వరాజ్య సాధనకు కొన్ని దశాబ్దాలు పట్టినప్పుడు స్వరాష్ట్ర సాధనకు కొన్ని సంవత్సరాలు పట్టడంలో ఆశ్చర్యంలేదని, తమను ఎవరూ అనుమానించ వనిలేదని మాజీమంత్రి శ్రీ మునిస్వామి చెప్పారు.

జిల్లాలోని హరిజన, గిరిజన వర్గాలవారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతున్నారనే ఒక రాజకీయ తీర్మానం మహాసభలో ప్రవేశపెట్టబడింది. చేనేత వారి సమస్యల పరిష్కారానికి సూచనలు చేస్తూ ఒక తీర్మానం గూడా ప్రవేశ పెట్టబడింది. దళిత వర్గాల ఆర్థిక పరిస్థితిని ఒక నిర్ణీత వ్యవధిలో అభివృద్ధి చేయాలని కోరే ఒక తీర్మానం గూడా ప్రవేశ పెట్టబడింది.

శ్రీ పి. బాలప్ప వందన సమర్పణ చేశారు.

(స్టాఫ్)

రాష్ట్ర రాజకీయ సమీక్ష:

కేంద్ర మంత్రి శ్రీ పంత్ రాక: ఆంధ్ర సమస్య పరిష్కారం

వీలయితే సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్‌లో జనవరిలో ప్రవేశపెట్టిన రాష్ట్రపతి పాలనకు స్వస్తి చెప్పి ప్రజాప్రతినిధులకు పరిపాలనను అప్పజెప్పాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. రాష్ట్రాన్ని ఎదుర్కొన్న రాజకీయ సమస్యకు పరిష్కారం కనుక్కున్నాక ప్రజాప్రభుత్వం రావాలా, ప్రజాప్రభుత్వం వచ్చాక పరిష్కారం కుదరాలా అన్న ప్రశ్న పెళ్ళికుదిరితేనేగాని పిచ్చి కుదరదు, పిచ్చి కుదిరితేనేగాని పెళ్ళిగాదు అన్న రకంగా ఉన్నది.

రాష్ట్ర రాజధానిలో రాష్ట్రంలోని మూడింట రెండు వంతుల జనాభాకు విద్య, ఉద్యోగవనతులలో న్యాయం జరిగే ఏర్పాట్లు లేనందువల్ల ఆంధ్రప్రాంతంలో రాష్ట్రం రెండుగా విడిపోవాలని మహోద్యమం కొనసాగింది. ముల్కీ నిబంధనలు గూడా ఏ రూపంలోనూ ఉండరాదని వారు కోరుతున్నారు. ప్రాంతీయ సంఘం గూడా ప్రత్యేక భావాలను పెంచి పోషిస్తోంది గనుక అది కూడా రద్దు కావాలన్నారు. కేంద్రమంత్రి శ్రీ కొత్తపల్లి రామయ్య, ఆరవ ఆర్థిక విచారణ సంఘ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆంధ్రక్రాంగ్రెసులోని వివిధ వర్గాలతో మాట్లాడి ఇక్కడి పరిస్థితిని కేంద్రానికి వివరించారు. కేంద్రమంత్రివర్గం ఆంధ్రసమస్యను గూర్చి చర్చించిన ఫలితంగా ప్రస్తుతం కేంద్ర మంత్రి శ్రీ కె. వి. వంత్ ఉన్న పరిస్థితిని కళ్ళారా చూసి, చెవులారా తెలుసుకుని, ప్రధానికి తమ సూచనలకు తెలుప వచ్చారు.

మాజీముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనుచరులలో ఆంధ్ర, తెలంగాణా వర్గాలు రెండుగా విడిపోయినవి. తెలంగాణా వారిలో ఆయన అభిప్రాయాలు వెల్లడిస్తున్నవారిలో శ్రీ జి. రాజారామ్, శ్రీ మాణిక్‌రావు, శ్రీ జగన్నాథరావు ప్రభృతులు ఉన్నారు. ప్రాంతీయ సంఘానికి ఉన్నవిద్య, ఉద్యోగ విషయాలను తప్పించి దాన్ని అలాగే వుంచి అభివృద్ధి వ్యవహారాలకే దాన్ని పరిమితం చెయ్యాలని వారి కోరిక.

మూడు ప్రాంతాలకు మూడు అభివృద్ధి మండలులు పెట్టుకోవచ్చునని గూడా వారు అంటున్నారు. రాజధానిని స్వేచ్ఛామండలం చేస్తే ఆ మేరకు నష్టాన్ని కేంద్రం భరించి తెలంగాణాలో ఒక విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్, వైద్య కళాశాలలు కావాలని కోరుతున్నారు. ప్రత్యేక లెక్కలు ఉండాలని వారి వాదంగా ఉన్నది.

మాజీమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ కోదాటి రాజమల్లు, మరి ఆరుగురు మంత్రులు రాజధానిని స్వేచ్ఛామండలం చెయ్యాలని, ప్రాంతీయ సంఘం రద్దు కావాలని, ప్రత్యేక బడ్జెట్ ఉండరాదని అంటున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ఒకే అభివృద్ధి మండలి అవసరమని కోరుతున్నారు. డా: మర్రి చెన్నారెడ్డి అధ్యక్షత ఉన్న శ్రీ చొక్కారావు ప్రభృతులు రాష్ట్రం విభజన గావాలని, లేకపోతే ప్రస్తుత ఏర్పాట్లు ఉంచి ఏడాది తర్వాత ప్రజాభిప్రాయాన్ని సేకరించి, సమయికృత లేక విభజన ప్రజాభిప్రాయాన్ని అనుసరించి కొనసాగించాలని అంటున్నారు. ఈ వర్గం రాజమల్లు వర్గాన్ని "పూర్తి శరణాగతులు"అనీ, రాజారామ్ వర్గాన్ని "అర్ధశరణాగతులు"అనీ అవహేళనచేస్తూ తామే నిజమయిన తెలంగాణా శ్రేయోభిలాషులమని తెలుపుతున్నారు.

ప్రతిపక్షానికి చెందిన తెలంగాణా ప్రజాసమితి వారయిన శ్రీ బి. సత్యనారాయణరెడ్డి వర్గం అయితే రాష్ట్రాన్ని విభజించాలని, వెంటనే శాసన సభను రద్దు చేసి ఎన్నికలు జరపాలని కోరుతున్నారు.

ఆంధ్రప్రాంత కాంగ్రెసు వారయితే ఆ మధ్యవరకు స్పష్టంగా రెండు వర్గాలుగా ప్రత్యేక వాదులు, సమైక్యవాదులు రెండుగా ఉంటూ వచ్చారు. మళ్ళీ సమయిక్య వాదులలో నరసింహారావు అనుకూలురు వ్యతిరేకులు క్రింద మారారు. నిన్నగాక మొన్న నాయకత్వం వివాదమును వెనక్కు నెట్టి, ఉద్రేకకారకాలయిన సమస్యలన్నీ రద్దు కావాలని ఒక్కమాట అనగలిగారు. శ్రీ పంత్‌కు కూడా వారంతా ఒకే విజ్ఞప్తి ఇచ్చే స్థితికి ఆదివారం రాత్రికి వచ్చారు.

ఆంధ్రకాంగ్రెసు ప్రత్యేక వాదులయితే పైకి విభజన కావాలంటున్నా ప్రజలకు యిష్టమయితే నిర్బంధ రాష్ట్రానికి ఒప్పుకుంటారని చెబుతున్నారు, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కోయిలకుంట్లలో వుంటున్నారు. శ్రీ పి. జనారెడ్డి రాజధానిలో వుండి ఈ వ్యవహారాలు నడిపిస్తున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి అనుచరులు నిర్బంధ రాష్ట్రం — లేదా —విభజన అనే నినాదంలోనే వున్నారు. శ్రీ వెంగళరావువర్గము, శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్గము, ఆంధ్ర సమయిక్యవాదులలో చాలా మంది నిర్బంధ రాష్ట్రానికి అనుకూలంగా శ్రీపంత్‌కు చెప్పగలరు. ఆంధ్రప్రత్యేక వాదులలో కూడా నిర్బంధ మయిన రాష్ట్రానికి తెలంగాణావారు ఒప్పుకుంటే ప్రజలను తాము ఒప్పించే అవకాశం ఉండగలదంటున్నారు. రాజధాని స్వేచ్ఛామండలం వరకు అంతా ఒప్పుకుంటున్నారు. ఉద్యోగాలు మాండలికంగా సర్దుబాటు చేసుకోవచ్చునంటున్నారు. ప్రాంతీయ సంఘం, అభివృద్ధి మండలులు, ప్రత్యేక బడ్జెట్‌ల విషయంలోనే భిన్నాభిప్రాయాలు ఉన్నవి. ఈ భిన్న అభిప్రాయాలను సమన్వయం చేసి వీలయితే రాష్ట్రపతి పాలనకు స్వస్తి చెప్పి దుర్భిక్షము మున్నగు సమస్యలను ఎదుర్కోవడానికి ప్రజాప్రతినిధులకు పరిపాలన ఇచ్చే వాతావరణం కల్పించాలనే శ్రీ పంత్ వచ్చారు. ఉభయ ప్రాంతాలవారికి న్యాయం చేసే ప్రతిపాదనలు వారు ఆలోచిస్తున్నారు.

నాయకత్వం విషయం అన్ని విషయాలకు అభ్యంతరంగా ఉన్నది. శ్రీ పి. వి. నరసింహారావుయే నాయకుడుగా కొనసాగాలని కొందరు అంటున్నారు. ఆయన తప్పుకుంటేనే ఉద్రేక కారణం తప్పుతుందని ప్రత్యేక వాదులందరూ, సమయిక్యవాదులు కొందరు అంటున్నారు. కాంగ్రెసు అధిష్టానవర్గం చెప్పినటుల ఎప్పుడూ ఆయన విధాలుగనుక అదిగూడా అభ్యంతరంగాదని ఆయన అనుచరులు కొందరు అంటున్నారు. ఆయన దిగిన గుర్రాన్ని రాష్ట్రపతికి వప్పగించారు. గనుక, రాష్ట్రపతి నుంచి ఆ జీనును, గుర్రాన్ని పుచ్చుకొని నడిపించగల దక్షుడు ఎవడా అనే కేంద్రం దుర్భిణీపెట్టి చూస్తోంది. ఎవరు నాయకులుగా వచ్చినా విభాయించుకు రావడం అంతసులభం గాదు.

— (పి. ఆర్.)

కళావంతుల సమస్యలు

ఆర్యా, అమ్మపెట్టావెవ్వదు అడుక్కుతిన నివ్వదు—అన్నట్లు దాతలు శ్రీనివాస సూర్యచంద్రరావుగారిలాంటి పెద్దలు కపిలేశ్వరపురంలో దేవదాసీలకు నృత్యపాఠశాల పెట్టుచున్నట్లు విని చాలా సంతోషించాము. కాని "దేవదాసీలకు నృత్యపాఠశాల తగదు" అంటూ బాపట్ల పట్టణ కళావంతుల సంఘ అధ్యక్షులు అయిన శ్రీ దాసరి ఆదినారాయణగారి 29—5—1973 న ఆంధ్రపత్రిక డైలీలోని ప్రకటన చదివి చాలా నవ్వుకున్నాం. ఆనాటి నుండి వస్తున్న మేజవాణీలు దెబ్బతిన్న ఈ రోజుల్లో, కుల వృత్తినే ఆధారపడి ఉన్న కళావంతులకు యీ నృత్యపాఠశాల పెట్టుట మంచి అవకాశంగా భావించాము.

ఏ ఆధారమూలేని బీదలకు యిళ్ళస్థలాలు పట్టా భూములు యితర పౌకర్యాలు ఆయా సంఘ పెద్దలు ప్రభుత్వంలో పోరాడి కల్పించుచున్నారు. కాని యీ కళావంతుల సంఘ పెద్దలు మాత్రం కులవృత్తి మానండి తరువాత చావండి అంటున్నారు. ఏ ఆధారము లేకుండా కులవృత్తి మానితే ఈ పాపులే ఇంకా నీచాతి నీచానికి దిగజారి యీ పెద్దలకు తలవంపులు తేగలరని నా హెచ్చరిక. భోగంమేళాలు అంతరించినవనుట ఆదినారాయణగారి అవివేకం. ఆడపిల్లలకు కట్నాలకు జడిసి పెళ్ళిళ్లు చేయలేక, యింట్లో గడవక సామలుగా ఆడ పిల్లలను తయారు చేస్తున్నారు. యీ సంఘ పెద్దలు భోగం మేళాలు నిషేధించాలని ప్రభుత్వం వార్కి అర్జీలు పెట్టుచున్నారు. దాని కులవృత్తి పైనే ఆధారపడిన కడు బీద సామలకు ఒకదారి చూపుటకు ప్రభుత్వంతో పోరాడి ఏ పట్టా భూమిలో, ఏ వైనా చిన్న కుటీర పరిశ్రమలో, చిన్న చిన్న వ్యాపారానికి అప్పులుగానో యిప్పించుట ఈ కళావంతుల సంఘ పెద్దల కనీసధర్మం అని గుర్తు చేస్తున్నాము. అప్పుడు 'మీకు వలాన నదుపాయములు కల్పిస్తున్నాము యింకా సానులుగా ఎందుకు తయారగుచున్నారని దెబ్బలాడు అవకాశం ఉంటుంది. ప్రభుత్వంలో దెబ్బలాడి నదుపాయములు కల్పించు దమ్ములేని యీ కళావంతుల సంఘం పెద్దలు బీదవారిపొట్లదుమ్ము కొట్టుటకు ప్రయత్నించి వారి చేతకాని తనం బుజువు చేసుకుంటున్నారని నా హెచ్చరిక. భోగంమేళాలకన్నా నీచాతి నీచంగా తయారైన సినిమా తారల అర్ధనగ్న దుస్తులు, వృత్యాల విషయం ఏమంటారో యీ పెద్దలు.

ఏలూరి వీరరాఘవరావు,
విలేజి డెవలప్‌మెంటు ఆఫీసరు,
ద్రాక్షారామం.

పాఠకులలేఖలు

శ్రీ జగ్గయ్య హితవు

ఆర్యా, "శ్రీ జగ్గయ్య హితవు" (27 ఆదివారం) మీ పత్రికలో చదువుచున్నంతసేపు చదివేవారందరికీ ఒడలు పులకరించి, వేడి రక్తం ప్రవహింప చేసేదిలా ఉంది. చదివేవారికి ఇంత ఉత్తేజం కలగచేస్తుంటే, ఇక విన్న శ్రోతలమీద ఈ ఉపన్యాస ప్రభావము ఇంకా ఎక్కువగా పని చేస్తుంది.

శ్రీ జగ్గయ్యగారు చెప్పినట్లు (ఆంధ్రులు) మన ఆత్మాభిమానం, ఆత్మ గౌరవం కాపాడుకోడానికి పోరాడుచున్నాము. ఉద్యమంలో ఉంటూ, ఉద్యమానికే వెన్నుపోటు పొడిచే వారని, జాగ్రత్తగా కనిపెట్టి ఏరివేయాలి. ఎవరైన నాయకత్వం లేనిదే ఎటువంటి ఉద్యమం సత్ఫలితం ఇవ్వదు. మన ఈ ఉద్యమ "రథము"మ గమ్య స్థానము చేర్చేదుకు, యువకులు ముందడుగు వేయాలి. యువకులే నాయకత్వం చేపట్టాలి. వృద్ధ నాయకులు అండదండలుగా ఉండినవాడు జై ఆంధ్ర అవతరించి తీరుతుంది. జై ఆంధ్ర, జై భారత్, జై తెలంగాణా.

ఎ ఎల్. నారాయణ,
2—2—1147 స్కూలల్లకుంట,
హైదరాబాదు—44

రాష్ట్రపతిపాలన

ఆర్యా, హైదరాబాదులో శ్రీ కె. గోపాలరావుగారు విశాఖలో వాస్తవిక దుస్థితిని చక్కగా వివరించినట్లు, విశాఖపట్టణము నకు ఒక పురపాలక సంఘం వుందనీ, హెల్తు ఆఫీసరూ, కమీషనరూ వగైరాలు పని చేస్తుంటారనీ, ఎవరికీ జ్ఞానము ఉండదనీ వ్రాశారు. ఇది అక్షరాల నిజం.

ఉదాహరణకి దొండపర్తి, వరోనా రోడ్డు మీదుగా ఎన్.జి.జి.ఒ కాలనీ వెడితే తెలుస్తుంది. రోడ్డు కిరుప్రక్కలా కట్టియున్న గోదెలు, పూరిగుడిసెలు, వాటిలో పేకాట మరో ప్రక్క సారాయి దుకాణం, చీకటిపడ్డ తర్వాత ఆ దారిన పోయేవారికి ఎంత ఆటంకంగా వుంటుందో తెలీదు.

ఇకపోతే, ఆ రోడ్డు ప్రక్కనే ఒక పబ్లిక్ లావెటరీ ఉంది. అక్కడి చెప్పలేనంత కంపుకొడుతూ అసహ్యంగా యుంటుంది. ఎమ్మెస్సీపాలిటీ వర్కర్లు రోజూ దొడ్లు వూడ్చినా, వాటిని అక్కడ డబ్బాలలో నిల్వచేస్తారు. ఈమధ్య ఎస్.జి.ఒ. కాలనీ చాల అభివృద్ధి చెందింది. అప్పటి నుండి సినిమాకైనా, ఆఫీసులకునైనా పోవాలంటే అడొక్కటే మార్గము. రోడ్డు ప్రక్కనే యున్న ఎప్పుడూ కంపుకొడుతూ యుంటే ఈ డబ్బాలను గూర్చి, ఆ పాయిఖానాను అక్కడినుండి మార్చాలి అని మునిసిపాలిటీవార్కి ఎన్నిసార్లు అర్జీ పెట్టినప్పటికీ యిప్పటివరకూ అచ్చట పరిస్థితి అలాగేయున్నది. యిదివరకు చాలమంది యిలా దినపత్రికలలో లేఖలు వ్రాసినప్పటికీ, పోలీసుశాఖవారు గానీ, మున్సిపాలిటీవారు గానీ యింతవరకూ పట్టించుకోలేదు.

కనీసం యిప్పుడైనా సరోనారోడ్డు ప్రక్కని వూరిగుడిసెలు తీయించి, ఆ పబ్లిక్కు పాయిఖానాను వేరే చోటికి మార్చే ప్రయత్నము చేయవలసిందిగా విశాఖపట్నం మున్సిపాలిటీవారిని మరీమరీ కోరుచున్నాము.

పి.వెంకటరావు,
5—1—613 ఎస్.జి.జి.ఒ.కాలనీ,
విశాఖపట్నం — 4.

రాష్ట్రపతిపాలన-విశాఖ ప్రజల పరిస్థితి

ఆర్యా, రాష్ట్రపతిపాలన—విశాఖ ప్రజల పరిస్థితి అన్న శీర్షిక క్రింద శ్రీ కె. గోపాలరావు, విశాఖపట్నం వ్రాసిన విషయాలు చదివి ఆశ్చర్యచకితుణ్ణయ్యాను.

పిరి వ్యానం అంతా విశాఖజిల్లా కలెక్టర్ గార్ని దూషించడమేగాక, మంచి పరిపాలన చేయలేని వ్యక్తిగా నిరూపించడాన్కి పడినపాట్లు అన్నీ,యిన్నీకావు. బజారులో వంకాయలు కె.జి. రూ 2లు నుండి బీరకాయలు కె.జి. 1కి 1.25 పైసలు వర్కు అమ్ముటకు జిల్లా కలెక్టరే బాధ్యుడట! ఇంట్లో భార్య మగనిపై అలిగి కూడు వండకపోతే కూడా కలెక్టరుగారే బాధ్యుడని ప్రచారంచేయలేదు వ్యాసకర్త? అసలు యీ జిల్లాలో యింత దక్షతగా పరిపాలించిన జిల్లా కలెక్టరు యీ పది, పదిహేను సంవత్సరములలో శ్రీ ఆచంట గారు ఒక్కరే అనుటలో సందేహం లేదు. ఆనధికారుల ఒత్తిడికి లొంగి, వారి అనుయాయులకు ఉపయోగపడ లేదనే కినుకతో జిల్లాలో కొంతమంది గావించే విష్ప్రచారమే శ్రీ గోపాలరావుగారు వెళ్లగక్కారు. శ్రీ కలక్టరుగారు తన పరిధిలో గ్రామీణ మంచినీటి సౌకర్యం నుండి హరిజన కాలనీల నిర్మాణము వరకు విరామమే యెరుగక శ్రమించి, తన క్రింది అధికారులు శ్రమించేటట్లు చేసి సకాలములో పూర్తి చేయుట శ్రీ గోపాలరావుగారి దృష్టికి రాలేదనుకుంటా బియ్యం దొరకక ఎన్నో యిబ్బందులకు గురియగుచు కిలో రు. 2 చొ.న కొనలేక బాధపడుతున్న ప్రజానీకాన్కి, యితర జిల్లాల నుండి తెప్పించి రు. 1.63 పైసలకు విక్రయించే సదుపాయం కలుగజేసినది కలక్టరుగారు కాదా? దరలు ఆకాశాన్నంటిన -ఒక్క విశాఖజిల్లాలోనేకాదు - యావత్ భారత దేశంలోనే అలాగున్న సంగతి శ్రీ గోపాలరావుగార్కి తెలియదా? విశాఖ జిల్లాలో యీ కలక్టరుగారు మారిపోతే దరలు తగ్గుతాయనే హామీ శ్రీ గోపాలరావు గారు యివ్వగలరా? బాధ్యతగల వ్యక్తిగా మెలగవలసిన ఒక పత్రికా సంపాదకుడే రాజకీయ వైషమ్యాలకులోనై పటిష్టంగా పరిపాలనా దక్షత కలిగిన ఒకమంచి వ్యక్తిని దూషించుట యుక్తముగాదు, కువిమర్శచేయుట భావ్యముకాదు.

పి, ఆర్.పి. రావు,
కొత్తవలస.

మనవి

లేఖలు రాసేవారు తమ పేరు, పూర్తి చిరునామా [తెలుగులిపిలో] ఈ కింది విధంగా రాస్తే బాగుంటుందని మనవి:

పేరు ఊరు
చిరునామా తాలూకా లేక జిల్లా
[అవసరమయితే]

ఉదాహరణకి [కల్పితమయిన వివరాలు]:

పి. రామారావు, విజయవాడ—10,
12, సోమా రావువీధి, కృష్ణా జిల్లా.
లేక
ఆ కొండలరావు, కొత్తూరు,
ఏలూరు తాలూకా,
34, బోయవీధి, పశ్చిమగోదావరి జి
—సం

శ్రీమద్రామాయణము

సుందరకాండ

శ్రీయామిజాల పద్మనాభస్వామి

21 వ సర్గ

సమాం ప్రార్థయతాం యుక్తాం
సుసిద్ధి మివ పావకాత్
ఆకాశం సమయా కార్యం
ఏక పత్న్య విగర్హితమ్ 4

ధర్మ కార్యాలుచేసే నిర్మలాత్ముడు పుణ్యఫలాన్ని కోరడంలేదు న్యాయం. అధర్మపరుడై పాపపు పనులు చేసే దురాత్ముడు దురాశతో కోరితే పుణ్యఫలం వస్తుందా? రావడం రాకపోడం అలోచించవచ్చు. అసలు కోరడానికే దురాత్ముడికి అర్హతలేదు. నీవు నన్ను ప్రార్థించడానికే అర్హుడవుకావు...ఇక నా విషయం... మూర్ఖుడా! నేను పతివ్రతను. నీచమైన, కానివని నీ నోట చేస్తావు!.....

కులం సంప్రాప్తయా పుణ్యం
కులే మహతి జాతయా
ఏవమున్మార్గతః వైదేహీ
రావణం తంయశస్వినీ 5

నేను పరమ పావనమైన వంశంలో పుట్టి సర్వ ధర్మవేత్త అయిన పుణ్యాత్ముని చేతులో పెరిగాను. అలాంటి లోక పూజ్యమైన సూర్యవంశంలో కోడలుగా కాలుపెట్టాను. నేను నీవక్రవృత్తాలు చేస్తానని ఎలా వూహిస్తున్నావు'—అని రావణుడికి జవాబిచ్చింది జానకి.

రావణం పృచ్ఛతః కత్వా
భూయోవచ నమ్ జ్రవీత్
ఆ మాటలు వాడు వింటూడా పోతాడెమో అనుకున్నది. వాడు కదల్లేదు. మెదిలిగి యిల్లా అన్నది.

నాపాపపుపయోక్ భార్యా
పరభార్యా సతీతవ 6

పరపురుషుని ధర్మపత్నిని. పాతివ్రత్య నియమాలతో బ్రతికేస్తున్నాను. నన్ను నీవు కోరడం అనేది తగదు.

సాధు ధర్మమవేక్షస్వ
సాధు సాధువ్రతం చర!
యథా తవ తథాన్యేషాం
రక్ష్యదారా నిశాచర! 7

సజ్జనులు మెచ్చదగిన ధర్మమును బాగా ఆలోచించు. సత్పురుషులు ప్రశంసించే నియమాలను అనుసరించు. చూడు! రాక్షసుడా! నీ భార్యలను నీవెలా కాపాడుకుంటావో ఇతరులు అలాగే వారి భార్యలను కాపాడుకోవాలి కదా! (నీ భార్యలను ఇతరులు కన్నెత్తి చూడకూడదని నీవు ఎలా ఎంత జాగ్రత్తగా చూసుకుంటావో మరి వరులకూ వారి భార్యలు అలాగే కదా!)

ఆత్మానమ్ నీమాంకృత్వా
స్వేషు దారేషు రమ్యతాం
అతుష్టం స్వేషు దారేషు
చపలం చపలేంద్రియమ్
వయంతివికృతి ప్రజ్ఞం
పరదారాః పరాభవమ్. 8

నేను పరకాంతను. నన్నే సాటిగాతిసుకో. నాపై ఆశ విడిచి పెట్టు. నీ భార్యలతో కూడి సుఖంగా ఉండు. తన యిల్లాలితో తృప్తి పొందక ఇంద్రియాల ప్రాబల్యానికి లొంగిపోయి చపలుడై తన బ్రతుకులో రాబోయే కీడును గ్రహింపలేని అవివేకికి, పరకాంత వల్ల వచ్చేది భరింపలేని అవమానమూ, హాగీ తప్ప, సుఖమూ శుభమూ రావు. బాగా ఆలోచించుకో.

[వశేషం]

మాదూరి సమస్యా

వడిచేవారికి బాధ

(10వ .లు బహుమతి పొందిన లేఖ)

మా ఊరినించి బోధన్‌కు వెళ్లే అవసరం తరుచు అందరికీ వుంటుంది. ఈ రోడ్డు మధ్యలో వీడిమ ప్రక్కన బాగా లేదు. ఎడమ ప్రక్క వెళ్లాల్సిన లారీలు, కార్లు అన్నీ కుడిప్రక్క నుంచి వెళ్తాయి. నడిచేవారికి ఇబ్బందిగా వుంది.

ఎం. లక్ష్మీనారాయణ, కేరాఫ్ ఎం. రాజయ్య, బట్టల దుకాణం, శక్కర్‌నగర్ (పో), బోధన్ (తా), నిజామాబాద్ (జి.)

ఎక్కడా నీళ్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

Form-S.T.U. స్కీమ్ నెం. 124/73

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315వ నిబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతముగాను, చాలినంతగాను, పొదుపుగాను, సక్రమ పద్ధతిలోనూ రోడ్డురవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది 1వ షెడ్యూలులోని ప్రాంతము/మార్గములకు సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయముతోనున్నది.

ఈ మేరకు క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939 మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు — I

ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము ఒంగోలు—కొత్తపట్నం లేక మార్గము.

షెడ్యూలు — II

1. మార్గం (బయలుదేరుస్థలం, గమ్య స్థానం, మార్గములోని ముఖ్యస్టేషనులు మార్గం దూరం.) — ఒంగోలు — కొత్తపట్నం (వయా) మారారెడ్డిపాలెం, ఈతముక్కల, మన్నూరు, ఈతముక్కల, రాజుపాలెం. (29 కి. మీ)
2. టవున్ సర్వీసా లేక మఫిషియల్‌సర్వీసా? మఫిషియల్ సర్వీసు అయినట్లయితే, ఆర్డినరీ సర్వీసా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా తెలుపుము — మఫిషియల్ సర్వీసు — స్టేజి క్యారేజి—ఆర్డినరీ
3. ఒక్కొక్కమార్గంలోఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా తొలగించి రోడ్డు రవాణాసంస్థ నిర్వహించదలచిన స్టేజి క్యారేజీల సంఖ్య. — ఇతరులను పూర్తిగా తొలగించి ఒక బస్‌ను నడుపుటకు ఉద్దేశించబడినది.
   (ఎ) టైపు — సెలూను
   (బి) సీటింగ్ కెపాసిటి — 50 నుండి 54 సీటింగ్ కెపాసిటీ.
4. ఒక్కొక్కమార్గంలోఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగాతొలగించి రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన ట్రిప్పులసంఖ్య. — ఈ క్రింది గమనికలో తెలిపిన పరిమితికి మినహా ఇతరవ్యక్తులనుపూర్తిగాతొలగించి 6 రవుండ్ ట్రిప్‌లను నడపదలచిఉన్నది.
5. బండ్లు ఏ యే వేళలలో నడుపదలచినది. — రాక పోకల వేళలు ఈ క్రింద ఇవ్వబడినవి.
6. సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సుల సంఖ్య. — షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సుల సంఖ్యలో 12½ శాతం రిజర్వులో ఉంచబడును.
7. బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్స్‌కు మరమతులకు చేయదలచిన ఏర్పాట్లు. — ప్రస్తుతం ఉన్న మరియు ఎ పి ఎస్ ఆర్ టి సి క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిల్పుటకు, మెయింటెనెన్స్‌కు, రిపేర్లకు వసతులు ఉండగలవు. ముఖ్య కూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు మరియు వేసైడ్ షెల్టర్లు నిర్మించబడును. అదనముగా వేసవి కాలములో ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
8. ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు. — బస్సు స్టేషనులు నిర్మించబడేముఖ్యకూడలి ప్రాంతములలో బస్‌ల రాక పోకల తెలిపే బోర్డులు ఉంచబడును. ప్రయాణికులు, వారి స్వంత లగేజితోపాటు వార్తాపత్రికల పార్శెళ్లు, వెంటరానటువంటిపార్శెళ్లు, పోస్టల్‌మెయిల్ సంచులు అనుమతించబడును.
9. మార్గంలోగల స్టాండులు పోల్టులందు బస్సుల రాకపోకలు తెలియపరచు ఏర్పాట్లు.
10. ప్రయాణికులతో పాటు సరకులను కూడా అనుమతించెదరా ?
11. రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము. —

(సం) ఎం ఆర్. బాజీ
హోదా : జనరల్ మేనేజరు.
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (రాష్ట్ర రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్—20
తేది : 9—5—1973

స్కీం నెం 124/73 కు అనుబంధము

ఒంగోలు, కొత్తపట్నం (వయా) మారారెడ్డిపాలెం, ఈతముక్కల మన్నూర్, ఈతముక్కల మరియు రాజుపాలెం:

స్టేజి		వేళలు					
ఒంగోలు	పోక	5.30	8.00	10.45	13.30	16.00	18.45
మన్నూర్	రాక	6.05	8.35	11.20	14.05	16.35	19.20
	పోక	6.10	8.40	11.25	14.10	16.40	19.25
కొత్తపట్నం	రాక	6.30	9.00	11.45	14.30	17.00	19.45
	పోక	6.45	9.15	12.00	14.45	17.15	20.00
మన్నూర్	రాక	7.05	9.35	12.20	15.05	17.35	20.20
	పోక	7.10	9.40	12.25	15.10	17.40	20.25
ఒంగోలు	రాక	7.45	10.15	13.00	15.45	18.15	21.00

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

Form-S.T.U. స్కీమ్ నెం. 122/73

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతముగాను, చాలినంతగాను, పొదుపుగాను, సక్రమ పద్ధతిలోనూ రోడ్డురవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది I వ షెడ్యూలులోని ప్రాంతము/మార్గములకు సంబంధించినరోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయముతోనున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939, మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు—I

ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము కొత్తగూడెం — నత్తుపల్లి లేక మార్గము.

షెడ్యూలు—II

1. మార్గం (బయలుదేరు స్థలం, గమ్యస్థానం — మార్గములోని ముఖ్యస్టేషనులు మార్గం దూరం.) — కొత్తగూడెం — నత్తుపల్లి (వయా) యర్రగుంట, యర్రగుంట క్రాస్‌రోడ్స్ రాజాపురం, పెంట్లం, అన్నవరెడ్డిపల్లి, తురకలగూడెం (79 కి.మీ)
2. టవున్ సర్వీసా లేక మఫిషియల్‌సర్వీసా? మఫిషియల్ సర్వీసు అయినట్లయితే, ఆర్డినరీ సర్వీసా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా తెలుపుము — మఫిషియల్ సర్వీసు— స్టేజి క్యారేజి—ఆర్డినరీ
3. ఒక్కొక్కమార్గంలోఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా తొలగించి రోడ్డు రవాణాసంస్థ నిర్వహించదలచిన స్టేజి క్యారేజీల సంఖ్య. — తరులను పూర్తిగా తొలగించి ఒక బస్‌ను నడుపుటకు ఉద్దేశించబడినది.
   (ఎ) టైపు — సెలూను
   (బి) సీటింగ్ కెపాసిటి — 50 నుండి 54 సీటింగ్ కెపాసిటీ.
4. ఒక్కొక్కమార్గంలోఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగాతొలగించి రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన ట్రిప్పులసంఖ్య. — ఈ క్రింది గమనికలో తెలిపిన పరిమితికి మినహా ఇతరవ్యక్తులనుపూర్తిగాతొలగించి 6 రవుండ్ ట్రిప్‌లను నడపదలచిఉన్నది.
5. బండ్లు ఏ యే వేళలలో నడుపదలచినది. — రాక పోకల వేళలు ఈ క్రింద ఇవ్వబడినవి.
6. సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సుల సంఖ్య. — షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సుల సంఖ్యలో 12½ శాతం రిజర్వులో ఉంచబడును.
7. బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్స్‌కు మరమతులకు చేయదలచిన ఏర్పాట్లు. — ప్రస్తుతం ఉన్న మరియు ఎ పి ఎస్ ఆర్ టి సి క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిల్పుటకు, మెయింటెనెన్స్‌కు, రిపేర్లకు వసతులు ఉండగలవు. ముఖ్య కూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు మరియు వేసైడ్ షెల్టర్లు నిర్మించబడును. అదనముగా వేసవి కాలములో ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
8. ప్రయాణికుల వసతి సౌకర్యాలకుచేయదలచిన ఏర్పాట్లు. — బస్సు స్టేషనులు నిర్మించబడేముఖ్యకూడలి ప్రాంతములలో బస్‌ల రాక పోకలు తెలిపే బోర్డులు ఉంచబడును. ప్రయాణికులు, వారి స్వంత లగేజితోపాటు వార్తాపత్రికల పార్శెళ్లు. వెంటరానటువంటిపార్శెళ్లు, పోస్టల్‌మెయిల్ సంచులు అనుమతించబడును.
9. మార్గంలోగల స్టాండులు, పోల్టులందు బస్సుల రాకపోకలు తెలియపరచు ఏర్పాట్లు.
10. ప్రయాణికులతో పాటు సరకులను కూడా అనుమతించెదరా ?
11. రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము. —

(సం) ఎం ఆర్. బాజీ
హోదా : జనరల్ మేనేజరు.
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (రాష్ట్ర రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్,
హైదరాబాద్—20
తేది : 9—5—1973

స్కీం నెం. 122/73 కు అనుబంధము

కొత్తగూడెం, నత్తుపల్లి, (వయా) యర్రగుంట, యర్రగుంట క్రాస్‌రోడ్స్ రాజాపురం, పెంట్లం, అన్నవరెడ్డిపల్లి, భాస్కరాపురం,తురకలగూడెం మరియు జగన్నాథపురం.

స్టేజి		వేళలు	
కొత్తగూడెం	పోక	8—00	16—30
యర్రగుంట క్రాస్‌రోడ్స్	రాక	9—05	17—35
	పోక	9—10	17—40
అన్నవరెడ్డిపల్లి	రాక	9—35	18—05
	పోక	9—40	18—10
తురకలగూడెం	పోక	10—10	18—40
నత్తుపల్లి	రాక	10—40	19—10
	పోక	11—10	19—40
తురకలగూడెం	పోక	11—40	20—10
అన్నవరెడ్డిపల్లి	రాక	12—10	20—40
	పోక	12—15	06—00
యర్రగుంట క్రాస్‌రోడ్స్	రాక	12—40	6—25
	పోక	12—45	6—30
కొత్తగూడెం	రాక	13—50	7—35

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

Form-S.T.U. స్కీమ్ నెం. 119/73

1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతముగాను, చాలినంతగాను, పొదుపుగాను, సక్రమ పద్ధతిలోనూ రోడ్డురవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది 1వ షెడ్యూలులోని ప్రాంతము/మార్గములకు సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయముతో నున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939, మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు—I

ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము ఏలూరు—నత్తుపల్లి లేక మార్గము

షెడ్యూలు—II

1. మార్గం (బయలుదేరు స్థలం, గమ్యస్థానం, మార్గములోని ముఖ్యస్టేషనులు మార్గం దూరం.) — ఏలూరు — నత్తుపల్లి (వయా) గురుభట్లగూడెం మరియు గంగారం (75కి. మీ.)
2. టవున్ సర్వీసా లేక మఫిషియల్‌సర్వీసా? మఫిషియల్ సర్వీసు అయినట్లయితే, ఆర్డినరీ సర్వీసా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా తెలుపుము. — మఫిషియల్ సర్వీసు — స్టేజి క్యారేజి—ఆర్డినరీ
3. ఒక్కొక్కమార్గంలోఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా తొలగించి రోడ్డు రవాణాసంస్థ నిర్వహించదలచిన స్టేజి క్యారేజీల సంఖ్య. — ఇతరులనుపూర్తిగా తొలగించిఒక బస్‌ను నడుపుటకు ఉద్దేశించబడినది.
   (ఎ) టైపు — సెలూను
   (బి) సీటింగ్ కెపాసిటి — 50 నుండి 54 సీటింగ్ కెపాసిటీ.
4. ఒక్కొక్కమార్గంలోఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగాతొలగించి రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన ట్రిప్పులసంఖ్య. — ఇతరులనుపూర్తిగా తొలగించి 2 రవుండ్ ట్రిప్‌లను నడపదలచిఉన్నది.
5. బండ్లు ఏ యే వేళలలో నడుపదలచినది. — రాక పోకల వేళలు ఈ క్రింద ఇవ్వబడినవి.
6. సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సుల సంఖ్య. — షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సుల సంఖ్యలో 12½ శాతం రిజర్వులో ఉంచబడును.
7. బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్స్‌కు మరమతులకు చేయదలచిన ఏర్పాట్లు. — ప్రస్తుతం ఉన్న మరియు ఎ పి ఎస్ ఆర్ టి సి క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిల్పుటకు, మెయింటెనెన్స్‌కు, రిపేర్లకు వసతులు ఉండగలవు. ముఖ్య కూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు మరియు వేసైడ్ షెల్టర్లు నిర్మించబడును. అదనముగా వేసవి కాలములో ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
8. ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు. — బస్సు స్టేషనులు నిర్మించబడేముఖ్యకూడలి ప్రాంతములలో బస్‌ల రాక పోకలు తెలిపే బోర్డులు ఉంచబడును. ప్రయాణికులు, వారి స్వంతలగేజితోపాటు వార్తాపత్రికల పార్శెళ్లు వెంటరానటువంటి పార్శెళ్లు, పోస్టల్‌మెయిల్ సంచులు అనుమతించబడును.
9. మార్గంలోగల స్టాండులు, పోల్టులందు బస్సుల రాకపోకలు తెలియపరచు ఏర్పాట్లు.
10. ప్రయాణికులతో పాటు సరకులను కూడా అనుమతించెదరా ?
11. రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము. —

[సం.] ఎం ఆర్. బాజీ
హోదా : జనరల్ మేనేజరు.
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (రాష్ట్ర రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్,
హైదరాబాద్—20
తేది : 9—5—1973

స్కీం నెం 119/73 కు అనుబంధము

ఏలూరు, నత్తుపల్లి (వయా) గురుభట్లగూడెం మరియు గంగారం.

స్టేజి		వేళలు	
ఏలూరు	పోక	7—00	14—00
ధర్మాజీగూడెం	రాక	7—55	14—55
	పోక	8—00	15—00
చింతలపూడి	రాక	8—35	15—35
	పోక	8—40	15—40
గురుభట్లగూడెం.	పోక	9—10	16—10
నత్తుపల్లి	రాక	9—30	16—30
	పోక	10—00	17—00
గురుభట్లగూడెం	పోక	10—20	17—20
చింతలపూడి	రాక	10—50	17—50
	పోక	10—55	17—55
ధర్మాజీగూడెం	రాక	11—30	18—30
	పోక	11—35	18—35
ఏలూరు	రాక	12—30	19—30

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

నీవిలా అసిస్టెంటు ఇంజిన్స్ ఉద్యోగములకు అర్హులయిన అభ్యర్థులనుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రస్తుతం ఉద్యోగములు తాత్కాలికములైనవి కాని శాశ్వతము కావచ్చును.

ఖాళీల సంఖ్య . . . నాలుగు

ఉండవలసిన కనీస అర్హతలు :
(I) రాష్ట్రంలో అమలులో నున్న చట్టము ప్రకారము రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనరు అయి ఉండవలెను.
(II) ఒక గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి ఎం.బి.బి.ఎస్. డిగ్రీ పొంది ఉండవలెను. మరియు
(III) ఒక సంవత్సరము హౌస్ సర్జన్ షిప్ పూర్తి చేసి ఉండవలెను. ఇ. ఎస్. టి., రేడియోలజీ వంటి విషయములలో డిప్లొమోలవంటి ప్రత్యేకార్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత చూపబడును.

జీతం స్కేలు : రు. 500—30—620—40—900. మరియు ఇతర అలవెన్సులతో సహా నెలసరి మొత్తం జీతభత్యములు సుమారు రూ. 790 లు

వయోపరిమితి : తేది 1—7—1973కు 35 సంవత్సరములకు మించరాదు. షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలు వెనుకబడిన వర్గముల వారికి 5 సంవత్సరములు వయోపరిమితి సడలించబడును.

షరా : ఎన్నికయిన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌లో ఎచ్చటయినను పనిచేయవలసి ఉండును. వీరు అమలులో నున్నటువంటి కార్పొరేషన్ నిబంధనలను అనుసరించి బస్ పాస్‌కు, ఉచిత వైద్య సదుపాయములకు, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుయిటీలకు అర్హులగుదురు.

వెనుకబడిన వర్గములవారికి షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలవారికి కార్పొరేషన్ నిబంధనల ప్రకారం రిజర్వేషనులు ఉండగలవు.

పేరు, వయసు, విద్యార్హతలు అనుభవము, క్రీడ, సాంస్కృతిక కార్యకలాపములలో ఆసక్తి, ప్రస్తుత ఉద్యోగము, పొందుతున్న వేతనము, పోస్టల్ అడ్రసు మరియు ఉపయోగపడు యితర సమాచారములతో సహా పూర్తి వివరములతో గల దరఖాస్తులు పై తెలిపిన వానిని ధృవీకరిస్తున్న టూకాపీలను జతపరచి, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. పేరున వెల్లించబడునట్లు రూ 5 లు విలువగల పోస్టల్ ఆర్డరును జతపరచి రిక్రూట్‌మెంట్ అండ్ ట్రయినింగు ఆఫీసరుకు 23 జూన్ 1973 తేదీ లోపు అందునట్లు పంపవలెను. అసంపూర్తిదరఖాస్తులు ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించబడవు.

జనరల్ మేనేజర్.

ఆంధ్రా యూనివర్సిటీ

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్ వాల్తేరు (ఆంధ్రప్రదేశ్)

1973—74 విద్యాసంవత్సరమునకు ఈ క్రింద తెలిపిన కరస్పాండెన్స్ కోర్సులలో ప్రవేశము నిమిత్తము భారతదేశంలో మాత్రమే నివసిస్తున్న అర్హులయిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు స్వీకరించు ఆఖరు తేది 31 ఆగస్టు 1973.

1. ఫూడు సంవత్సరముల బి. ఏ. డిగ్రీ మొదటి యేడాదికోర్సు (హిస్టరీ, ఎకనమిక్స్ పొలిటిక్స్) బోధనా భాష : ఇంగ్లీషు.
2. మూడు సంవత్సరముల బి. కామ్. డిగ్రీ మొదటి ఏడాది కోర్సు. బోధనా భాష : ఇంగ్లీషు.
3. రెండు సంవత్సరముల ప్రీ— యూనివర్శిటీ కోర్సు
   i పార్టు — ఇంగ్లీషు
   ii పార్టు — తెలుగు లేక హిందీ
   iii పార్టు — ఆమోదించబడిన ఈ క్రింది కాంబినేషన్స్
   1. ఇండియన్ హిస్టరీ అండ్ సివిక్స్—ఎలిమెంట్స్ ఆఫ్ ఇండియన్ ఎడ్మినిస్ట్రేషన్.
   2. ఎకనమిక్స్ మరియు సివిక్స్
   3. ఎకనమిక్స్, అకౌంట్స్ మరియు కమర్షియల్ నాలెడ్జ్.
   4. ఇండియన్ హిస్టరీ, ఎకనమిక్స్.

బోధనా భాష ఇంగ్లీషు లేక తెలుగు.

కరస్పాండెన్సు కోర్సులు స్కూలులో ప్రవేశించుటకు ముందుగా, కళాశాల హాజరును (అటెండెన్స్) మినహాయిస్తూ రిజిస్ట్రార్, ఆంధ్రాయూనివర్శిటీ, వాల్తేరు వారిచే జారీచేయబడిన ఎగ్జంప్షన్ సర్టిఫికెట్ దాఖలు చేయవలెను.

కరస్పాండెన్స్ కోర్సులకు అభ్యర్థులు సమోదు చేసుకొనినదే ప్రయివేట్‌గా పై తెలిపిన పరీక్షలకు హాజరగుటకు యూనివర్శిటీ అనుమతి ఇవ్వదు.

ఈ సంవత్సరమునకు ఎగ్జంప్షన్ దరఖాస్తు మరియు ఎగ్జంప్షన్ రుసుము రూ. 75లు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారికి ఎట్టి అపరాధ రుసుం చెల్లించనవసరంలేకుండా చేరవలసిన ఆఖరుతేది 1జులై 1973. ఆటుతరువాత ఈ ఎగ్జంప్షన్ రుసుం రు. 75 లతోపాటు ఈ క్రింద తెలిపిన విధంగా అపరాధ రుసుంతోపాటు దరఖాస్తులు స్వీకరించబడును.

2 జులై 1973 నుండి 10 జులై 1973 వరకు రు. 5
11 జులై 1973 నుండి 31 జులై 1973 వరకు రు. 10
1 ఆగస్టు 1973 నుండి 31 ఆగస్టు 1973 వరకు రు. 35

అసక్తిగల అభ్యర్థులు ప్రాస్పెక్టస్, సిలబస్ మరియు ఎగ్జంప్షన్ మరియు ప్రవేశముల దరఖాస్తు ఫారములు నిమిత్తము రు 5 (అయిదు రూపాయలు మాత్రం) మని ఆర్డరు ద్వారా చెల్లించి ఈ క్రింది సంతకపుదారునికి వ్రాసుకొనవచ్చును.

ప్రొఫెసర్ కె వి. శివయ్య,
ఆనరరీ డైరెక్టర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

వేలము అమ్మకము

ఈ క్రింది వివరింపబడినట్టియు, హైదరాబాదినందున్న వివిధరకాల పాతపడిన కొత్త విడిభాగములు మరియు కదలిక లేని జనరల్ ఆయిటములు ముషీరాబాద్, హైదరాబాద్ నందు తేదీ 14—6—73 నాడు "ఉన్నవి ఉన్నట్లే ఉన్నచోటనే" అను పద్ధతిమీద బహిరంగ వేలములో విక్రయింపబడును.

ఐటం నెంబరు	సామగ్రి వివరములు	పరిమాణము (ఐటముల సమీకరణ సంఖ్య)
1.	జనరల్ ఆయిటములు : క్రింద తెలుపబడినవి.	1800

అ) స్పానర్లు, బాక్సు స్పానర్లు, రీమర్లు అనేక సైజులలోనున్న ఆకుపార్టులు, టూల్‌కిట్లు, టూలీ బ్యాగులు, మరియు టూలీ రోల్సు కలిగియుంటూ, వివిధ రకములైన బండ్లకు, వేగులకు మరియు యంత్ర పరికరములకు ఉపయోగపడుగా నుండి పలురకములైన పరిమాణములో గల వివిధములు.

బి) వివిధరకములైన వడ్రంగి పనివారుల పనిముట్లు.

సి) భారీయెత్తున టిక్కెట్టు జారీసేయు యంత్రములకు సంబంధించిన విడిభాగములు.

డి) వేల సంఖ్యలో బ్రాస్ బుషులు, బుట్టలు, బుషెల్సు మరియు రింగులువంటి యూనిఫారము సామగ్రి.

ఇ) సీట్లు, సీటు ఫ్రేములు, పలు పరిమాణములలోగల పెళుసు రబ్బరు, పెయింట్లు, మరియు పెయింటు బ్రష్లు మరియు గ్రీస్ గన్లు.

అమ్మకమునకు గల యీ సామగ్రి జిల్లాకేంద్రాలందు తేది 12—6—1973 నుండి 14—6—1973 వరకు స్వయముగా చూడవచ్చును. కావలసిన యితర వివరములకు స్టోర్సు ఆఫీసరు (డిస్పోజల్సు) వారిచుండి తెలుసుకొనవచ్చును.

జనరల్ మేనేజరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ.

టెండరు నోటీసు నెం. 3/73-74

ఈ దిగువ సూచించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగ్ యింజనీరువారిచే కారెంపూడి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారి ఆఫీసునందు తేది 26—7—73న సాయంత్రము గం.4—00వరకు తీసుకొనబడి అదేరోజున సాయంత్రము గం. 4—30 లకు తెరువబడును.

పనుల నెం.	పని పేరు	యిర్నెస్టు మనీ డిపాజిట్	ఒకటెండరు ఫారము ఖరీదు	కాంట్రాక్టు కాల కాలపరిమితి	అర్హులైన రిజిస్ట్రర్డు కాంట్రాక్టర్లు
		రూ.	రూ— పై		
1.	నాగార్జునసాగర్ కుడి కాలువ కి.మీ 109.033 నుండి 109.755 (పై 67/6 + 0 నుండి 68/1 + 390) వరకు త్రవ్వుట. (ఉడిజర్లు డీవుకట్‌లోని వార్మల్‌రీచిలో మిగిలిన పని)	8,300	31—00	9నెలలు	1,2మరియు 3వతరగతి
2.	నాగార్జునసాగర్ కుడి కాలువ కి.మీ 109.755 నుండి 110.865 (పై లు 68/1 + 390 నుండి 68/7 + 069) వరకు త్రవ్వుట.	25,100	31—00	9 నెలలు	1 మరియు 2వతరగతి
3.	నాగార్జునసాగర్ కుడి కాలువ కి.మీ110.865 నుండి 111.779(పై 68/7 + 069 నుండి 69/3 + 427) వరకు త్రవ్వుట. (ఉడిజర్లు డీవుకట్‌లో మిగిలిన పని).	12,500	31—00	9నెలలు	1,2మరియు 3వతరగతి
4.	నాగార్జునసాగర్ కుడి కాలువ కి.మీ114.241 నుండి 115.247(పై 70/7 + 587 నుండి 71/4 + 587) వరకు త్రవ్వుట. (అగ్నిగుండాల డీవుకట్‌లో మిగిలినది)	23,850	31 00	9నెలలు	1 మరియు 2వతరగతి
5.	నాగార్జునసాగర్ కుడి కాలువ కి.మీ 115.247 నుండి 116.655(పై 71/4 + 587 నుండి 72/3 + 587) వరకు త్రవ్వుట. (అగ్నిగుండాల డీవుకట్‌లో మిగిలిన పని)	29,810	31 00	9నెలలు	1 మరియు 2వతరగతి
6.	నాగార్జునసాగర్ కుడి కాలువ బ్లాక్ నం.13లో పెరుమాళ్లపల్లి మేజరుపై కి.మీ 13.020 (పై 8/0 + 475)వద్ద అక్విడక్టును కట్టుట.	6,700	31 00	9నెలలు	1 2మరియు 3వతరగతి

2. చేసిన పని విలువ నుండి 7½ శాతము తదుపరి సెక్యూరిటి డిపాజిట్‌గ బిల్లుల నుండి పట్టుకొనబడును.

3. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు తేది 7—7—73 లోపున యీ ఆఫీసు నకుగాని 1 నుండి 5 అయిటములకు కెనాల్సు డివిజను కారెంపూడి, 6వ అయిటమునకు కెనాల్సు డివిజను నెం. 1 వినుకొండగాని చేరులాగున పంపవలయును.

4. టెండరు ఫారములు తేది 16—7—73 నుండి 21—7—73 వరకు పై ఆఫీసులలో పనిచేయు దినములలో ఉదయము గం. 10—30 ని.ల నుండి సాయంత్రము గం. 5—00వరకు యివ్వబడును.

5. కాంట్రాక్టుఫారం:— లంప్‌సమ్.

6. టెండరు ఫారముల ఖరీదును పేయింగ్ ఆఫీసరు లింగంగుంట్ల వారిపేరమీద గవర్నమెంటు బ్యాంకులోనైనను, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వర్రావుపేట వందు చెల్లింపబడునట్లు క్రాస్డు డిమాండు డ్రాఫ్టునుకొని సదరు డ్రాఫ్టున టెండరు ఫారములధరభాస్తులతో ఆతపర్చి పంపవలయును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

7. టెండరు పెడ్యూలు కొనదల్చినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునందు ఆయా పనులకు ఎదురుగా చూపబడిన తగిన క్రింద రిజిష్టరు చేయించుకొన్నవారై యుండవలెను. వారి రిజిస్ట్రేషను పత్రములు నకళ్లను టెండరు ఫారముల దరఖాస్తుతో జతపర్చి పంపవలెను

గమనిక :— నాగార్జునసాగర్ చీఫ్ యింజనీరు(కాలువల) వారివద్ద రూ 50,000 సెక్యూరిటి డిపాజిట్ చెల్లించినవారు పైన పేర్కొనబడిన యర్రగుంటపని డిపాజిటులో 2/5 వంతు మాత్రమే చెల్లించి వారు పని పొందినట్లయితే 3½ శాతము చొప్పున తదుపరి సెక్యూరిటీ డిపాజిట్‌కొరకు బిల్లుల నుండి పట్టుకొనబడును.

కె వీ రామ్మోహన్,
సూపరింటెండింగ్ యింజనీరు
నాగార్జునసాగర్ కాలువల సర్కిల్
కారెంపూడి, పెద్దాపురం తాలూకా,
గుంటూరు జిల్లా.

కారెంపూడి
ది 4—6—73

కృష్ణాజిల్లాలో కాలువలు, రోడ్లు మరమ్మతులకు డబ్బు మంజూరు

(స్వకీయ విలేఖరి)

బందరు, జూన్ 12 : విజయవాడలోని పి. డబ్ల్యు. డి. ప్రత్యేక డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు కృష్ణాజిల్లా కలెక్టరు వివిధ పనుల నిమిత్తం నిన్న అదనంగా రూ. 3,40,000 మొత్తాన్ని విడుదల చేశారు. దీనిలో గ్యాన్సులూరి కాలువ మరమ్మత్తులు మొదలైనవాటికి రూ. 64,000 కట్టలేరు కాలువ మరమ్మత్తులకు రు. 40 వేలు, పతిర్రల చెరువు మరమ్మత్తులకు రు. 40 వేలు ఏర్పాటు చేశారు.

జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు కలెక్టరు రు. 1,20,000 మొత్తము విడుదల చేశారు. దీనిలో దుర్భిక్ష నివారణ సహాయ కార్యక్రమము క్రింద మంజూరు చేయబడి, ఇంకా కొంత పని మిగిలిపోయిన వాటికి రూ. 50 వేలు, జిల్లాపరిషత్తు పాఠశాలలలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడానికి రు. 25 వేలు, గంధ్రాయకుష్ఠు వ్యాధి రోగుల కేంద్రానికి రక్షిత మంచినీటి సరఫరా పథకానికి రూ. 25 వేలు, నిర్మలా కాన్వెంట్ స్కూల్ రోడ్డుకు రు. 20 వేలు ఖర్చు చేస్తారు.

రోడ్డు పనుల నిమిత్తం విజయవాడ రోడ్లు, భవనాల విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు మరో రు. 75 వేలు విడుదల చేశారు. కొన్ని కొత్త పనుల నిర్వహణకు, బకాయిలు తీర్చడానికి రు. 35 వేలు కేటాయించారు.

ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ విట్లామ్ సతీసమేతంగా రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరిని రాజభవన్‌లో కలుసుకున్నప్పటి చిత్రం.



నేడే చూడండి!
దక్షిణ భారతదేశంలో రజతోత్సవం జరుపుకున్న
విజయచిత్ర సురేష్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం)
నిర్మాత: తిరుమలశెట్టి
డి.రామానాయుడు
దర్శకత్వం:
కె.యస్.ప్రకాశరావు

బందరుకు కొత్త ప్రత్యేకాధికారి

బందరు పురపాలకసంఘం ప్రత్యేకాధికారిగా శ్రీ ఎం. మంగాచార్యులు గత శనివారం నాడు శ్రీ ఎన్. భాస్కరరావు నుంచి చార్జి తీసుకున్నారు. శ్రీ భాస్కరరావు ఆదోనికి బదిలీ అయ్యారు.

లిబియాలో అమెరికా చమురు కంపెనీ జాతీయానికి నిర్ణయం

ట్రిపోలి, లిబియా, జూన్ 12 : అమెరికర్ చమురు కంపెనీ అయిన బంకర్‌హంట్‌ను జాతీయం చేయాలని లిబియా విప్లవ సేనా మండలి నిర్ణయించిందని లిబియా అధినేత ముమ్మార్‌గడ్డాఫీ నిన్న ప్రకటించారు.



పంచాయతీరాజ్‌ను రద్దు చేయం

శ్రీ శివరాం వివరణ

నెల్లూరు, జూన్ 12 : పంచాయతీరాజ్య పరిపాలనా విధానాన్ని రద్దు చేయడమన్న ప్రశ్న లేనే లేదని, లోపాలు కొన్ని ఉన్నా, అభివృద్ధికి ఇదొక్కటే మార్గమని ప్రజలు అంగీకరించారని, ఈ పరిపాలనా విధానం చాలా ప్రధానమైనదని జిల్లా పరిషత్ పాలులో ఏర్పాటైన జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీ రాజ్యశాఖ కార్యదర్శి శ్రీ శివరాం తెలియచేశారు.

విధుల కొరతను అర్థిక వనరులను పెంచుకోవడం ద్వారా, విరాళాలద్వారానూ, బ్యాంకుల నుంచి ఋణాలు సంపాదించి తీర్చుకోవాలన్నారు.

అభివృద్ధి పనులు కొనసాగించడానికి తగినన్ని నిధులు సమకూర్చవలసిందిగా సమితుల అధ్యక్షులు కోరారు.

ఆంధ్ర సమస్య పరిష్కారంలో కేంద్రం జాప్యం : రాష్ట్ర మార్క్సిస్టు పార్టీ విమర్శ

విజయవాడ, జూన్ 12 : ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని పరిష్కరించడానికి శక్తిమంతమయిన చర్యలు గైకొనడంకు కేంద్రప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ సంఘం ఒక తీర్మానం చేసింది.

కాంగ్రెసులోని ప్రత్యర్థి వర్గాలనుకలపడానికి, కాంగ్రెసు పాలనన గట్టిపరచడానికి మాత్రమే కేంద్రం చర్యలు గైకొంటున్నదని సంఘం పేర్కొన్నది.

తాత్కాలిక సిబ్బందికి సమ్మె కాలపు జీతం ఇవ్వడానికి, ప్రభుత్వ ఉత్తర్వులపై మూసివేయబడిన స్కూళ్లకు చెందిన సమ్మె చేయని ఉపాధ్యాయులకు జీతం ఇవ్వడానికి ప్రభుత్వము నిరాకరించడం పట్ల సంఘం నిరసన తెలిపింది.

వేర్పాటు ఉద్యమాన్ని మరొకసారి రెచ్చగొట్టడానికి చెన్నారెడ్డి, బి.వి. సుబ్బారెడ్డి వర్గాలవారు జనసంఘం, స్వతంత్ర పార్టీ చేస్తున్న ప్రయత్నాల పట్ల సంఘం తీవ్ర వ్యతిరేకత ప్రకటించింది మార్క్సిస్టు పార్టీ చేసిన ప్రతిపాదనల వంటివాటినే మేధావుల్లో, అధికసంఖ్యాకులు ప్రతిపాదించడం పట్ల సంఘం సంతృప్తి వ్యక్తం చేసింది. పార్టీ ఇదివరలో సూచించిన పద్ధతుల్లో సమస్యను పరిష్కరించాలని సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

ఆహార పరిస్థితి దిగనాసిల్లిపోవడం, ధరలు పెరిగిపోతుండడం పట్ల సంఘం ఆందోళన వెలిబుచ్చింది. అన్ని నగరాలలో పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టాలని అన్ని గ్రామాలలోను చౌక దుకాణాలు తెరవాలని మిల్లర్లనుంచి లెవీ వసూలు పద్ధతి స్థానే భూస్వాములు నుంచి మిగుళ్లసేకరణ విపణికొచ్చిన ధాన్యాలు ప్రభుత్వం వేరుగా కొనుగోలు అనే విధానాన్ని ప్రవేశపెట్టాలని సంఘం కోరింది.

తెలంగాణా రైతుల సాయుధ పోరాటం (1946—52) వార్షికోత్సవాలను జూలై 4 నుంచి 15 వరకు జరపాలని సంఘం నిశ్చయించింది.

సంఘం జూన్ 4వ తేదీనుంచి కృష్ణాజిల్లా ఆమదాలవలసలో శ్రీ కొరతల సత్యనారాయణ అధ్యక్షతన మూడు రోజులు సమావేశమైంది. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఎం. బసవపున్నయ్య కూడా సమావేశానికి హాజరయ్యారు.

జాతీయ సమైక్యం పటిష్ఠతకు విద్యారంగంలో కృషి : సంయుక్త సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, జూన్ 12 : జాతీయసమైక్యానికి భంగకరమైన విషయాలు పాఠ్యగ్రంథాలలో వుండకుండా చూసేందుకుగాను పాఠ్యగ్రంథాలను నిరంతరం మదింపు చేస్తూవుండాలని విద్యావేత్తలు, విద్యార్థి నాయకుల సంఘం సిఫార్సు చేసింది.

సంఘం నిన్న రోజంతా సమావేశం జరిపి జాతీయ సమైక్య కార్యక్రమాల విస్తరణ, పటిష్టీకరణకు పెక్కు సిఫార్సులు చేసింది. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సమావేశాన్ని ప్రారంభించారు. విద్యాశాఖమంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్ అధ్యక్షత వహించారు.

జాతీయసమైక్య ఉద్దేశాన్ని పటిష్టం చేసి పెంపొందించే సాహిత్యాన్ని పెద్దఎత్తున ప్రచురించి, పంపిణీ చేయాలని సంఘం సిఫార్సు చేసింది.

ప్రస్తుతం అమలులోవున్న జాతీయ సమైక్య కార్యక్రమాలను మరింత పటిష్టం చేసి, విస్తరింప జేయాలన్నది సంఘం చేసిన మరొక సిఫార్సు, అంతేగాక విద్యా ప్రణాళికలోను, ప్రణాళిక వెలుపల పెక్కు రకాల కార్యక్రమాల ద్వారా మరింతనిర్దిష్టతను, ప్రగాఢతను ఈ కార్యక్రమానికి సమకూర్చాలని సంఘం కోరింది.

సమైక్యవాదులకు శ్రీ పంత్ సలహా

(9 పేజీ తరువాయి)

మం జరిగిన పిదప పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నాయని తగు పరిష్కార మార్గం కనుగొనడానికి ఇప్పుడు పరిస్థితులు అనుగుగా ఉన్నాయని అందులో వారు వివరించారు.

రాజధాని నగరంలో ఆంధ్రులకు ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలు పొందడానికి సమానవాకాశాలు ఉండాలని సూచించారు

కొత్తగా రూపొందించబడిన ఉపాధి విధానం వల్ల ముల్కీ నిబంధనలకు తావు లేదని వారు స్పష్టం చేశారు. ముల్కీ నిర్వచనంపై యిటీవల హైకోర్టు యిచ్చిన తీర్పును కూడా ఈ సందర్భములో శ్రీ పంత్ ధృష్టికి తెచ్చారు.

తెలంగాణా ప్రాంతంవారి ఉద్యోగాలకు వారే కలుగకుండా ఉండడమే తమ అభిమతమని పేర్కొంటూ, ఆయా ప్రాంతాలలో ఉద్యోగాలు స్థానికులకు లభించడానికి గాను, ఉద్యోగాల ఎంపికను జిల్లా స్థాయినుండి వికేంద్రీకరించాలని సూచించారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని రద్దు చేసి దాని స్థానే రాష్ట్ర అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలని అన్నారు. ఉద్యోగం సాధకబాధకాలను సత్వరం పరిష్కరించడానికి గాను ఒక ట్రిబ్యూనల్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు

తెలంగాణాకు వేరుగా ఆయ వ్యయ పట్టికను సమర్పించే పద్ధతిని స్వస్తి చెప్పాలన్నారు. ఇందువల్ల అనేక అపోహలు ఏర్పడుతున్నాయని అన్నారు అభివృద్ధి ప్రణాళిక విషయంలో అన్ని జిల్లాల వివరాలు తెలిసే విధంగా పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

జగ్‌జీవన్‌రామ్ హెచ్చరిక

పాక్ సేన తిరిగి దాడిచేస్తే పాక్ భూభాగంలోనే వారికి గుణపాఠం

భుజ, జూన్ 12 : పాకిస్తాన్ సేనలు భారత్‌పై దాడిఅనే దుస్సాహసానికి మళ్లి పాల్పడితే, వారిని తిప్పికొట్టడమేగాక పాకిస్తాన్ భూభాగంలోనే వారికి మంచి గుణపాఠం నేర్పడం జరుగుతుందని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించారు.

భారత్‌కు వ్యతిరేకంగా ఆయుధాల సేకరణకు వారు చేస్తున్న కృషి వారికి తోడ్పడదని, ఆయన మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

పూర్తి రక్షణ, భద్రత సమకూర్చబడుతుందని కచ్, తదితర పశ్చిమ సరిహద్దు ప్రాంతాల ప్రజలకు రక్షణమంత్రి హామీ యిచ్చారు. పాకిస్తాన్‌లో సైనిక కార్యకలాపాలను మన రక్షణ బలగాలు తెలుసుకునే ఉన్నవని ఆయన అన్నారు.

సిమ్లా ఒప్పందం గురించి, శాంతి రక్షణకు భారత్ కృషిని గురించి ప్రస్తావిస్తూ, వివాదాలను అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించడం ద్వారా పాకిస్తాన్ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు.

నిన్న ఉదయం సరిహద్దు భద్రతా దళం సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ మన సరిహద్దుపై దాడి చేయ ప్రయత్నించిన వారికి తగిన సమాధానమివ్వడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉండవలసిందని ఆయన వారిని కోరారు.

15న రఘురామయ్య విజయవాడ రాక

న్యూఢిల్లీ, జూన్ 12 : పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్తరఘురామయ్య ఈ నెల 15న ఢిల్లీ నుంచి విమానంలో ఉదయంగం.8.55కు హైదరాబాద్‌వస్తారు. అక్కడి నుండి అదేరోజు విమానంలో బయలుదేరిగం.10.30కు విజయవాడ వస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు కారులో మంగళగిరి వెళ్ళి అక్కడి నుండి గుంటూరు వెడతారు.



అమెరికాచే ఆయుధ విక్రయ విధానం సడలింపు

న్యూఢిల్లీ, జూన్ 12 : అమెరికా ఆయుధాలు, ఆధునాతనమైన సైనిక విమానాల విక్రయం విషయంలో నిక్సన్ ప్రభుత్వం తన విధానాన్ని సడలించుకున్నది.

అమెరికన్ ప్రభుత్వము ఇటీవలి వారాలలో ఇరాన్, కువైట్, సౌదీ అరేబియా దేశాలకు 4 వందల కోట్ల డాలర్ల (మూడు వేల కోట్ల రూపాయలు) విలువైన సైనిక సామగ్రి, సూపర్‌సానిక్ ఫైటర్ విమానాలు విక్రయించడానికి అంగీకరించింది.

ఇరాన్ తన ప్రాంతంలో పెద్ద సైనిక శక్తిగా రూపొందాలని కోరుకుంటున్నది. కాగా తమ రక్షణ శక్తిని పటిష్టం చేసుకోదలచినట్లు కువైట్, సౌదీ అరేబియా చెబుతున్నాయి.

పోగా, కొన్ని లాటిన్ అమెరికా దేశాలకు సైనికవిమానాలవిక్రయంపై 1968లో విధించిన నిషేధాన్ని తొలగించడానికి అమెరికా ప్రభుత్వం అంగీకరించింది.

భారత ఉపఖండానికి సంబంధించినంత వరకు మారణాయుధాలు కాని వాటిని విక్రయించడానికి మాత్రమే అమెరికా విధానం అనుమతిస్తున్నది. ఈ విధానం కొనసాగుతుందో, పాకిస్తాన్‌కు అనుకూలంగా సవరించబడుతుందో భవిష్యత్తే చెప్పగలదు.

—:o:—

భారత్–పాక్ విభేదాలు న్యాయంగా పరిష్కారం

సెంటో ఆశాభావం

టెహరాన్, జూన్ 12 : పాకిస్తాన్, భారతదేశాల మధ్య విభేదాలు న్యాయంగా పరిష్కారం కావడం ద్వారా భారత ఉపఖండంలో శాశ్వత శాంతి నెలకొనగలదన్న ఆశాభావాన్ని సెంటో వ్యక్తం చేసింది. రెండు రోజులపాటు గోప్యంగా జరిగిన సమావేశానంతరము నిన్న ఇక్కడ విడుదలయిన ప్రకటనలో ఈ ఆశ వ్యక్తం చేయబడింది.

యుద్ధ ఖయిదీల విడుదల సాధ్యమైనంత చురుకుగా జరగాలని పాకిస్తాన్, బ్రిటన్, ఇరాన్, టర్కీ దేశాల విదేశాంగ మంత్రులు, అమెరికా విదేశాంగమంత్రి విలియం రోజర్స్ నొక్కి చెప్పారని ప్రకటన పేర్కొన్నది.

భారత్‌తో సంఘర్షణ అనంతరము తనకు ఎదురయిన సమస్యలను ఎదుర్కొనడంలో పాకిస్తాన్ సాధించిన విజయాన్ని ఈ మంత్రులు పరిగణనలోకి తీసుకున్నారు.

పశ్చిమాసియా సంఘర్షణ, సెంటో ప్రాంతంలో విధ్వంసక శక్తుల కార్యకలాపాలను గురించి కూడా ఈ ప్రకటనలో ఉన్నది.

మే నెలలో ఉక్కు ఉత్పత్తులు

న్యూఢిల్లీ, జూన్ 12 : మేనెలలో ఉక్కు కర్మాగారాలకు బొగ్గు, వ్యాగనుల సప్లయి తగినంతగా లేదని, దీనివల్ల ఉక్కు ఉత్పత్తి నిశ్చల రవాణా బాగా దెబ్బతినగలదని హిందూస్తాన్ ఉక్కు సంస్థ తెలిపింది విద్యుచ్ఛక్తి సప్లయిలో కోత పరిస్థితిని మరింత తీవ్రం చేసిందన్నారు

మేనెలలో ప్రభుత్వరంగంలోని భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాల దామాషా ఉత్పత్తి 209,900 టన్నులు, 215000 టన్నులని, ఏప్రిల్‌లో వీటి ఉత్పత్తి 201300 టన్నులు, 214800 టన్నులని తెలిసింది

ప్రపంచ బ్యాంకుచే భారత్‌కు 17 కోట్ల డాలర్ల ఋణం

వాషింగ్టన్, జూన్ 12 : భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లకు కలిసి మొత్తం 23.6 కోట్ల డాలర్ల ఋణాలు, పరపతి సమకూర్చడానికి ప్రపంచబ్యాంకు దాని అనుబంధ సంస్థలయిన అంతర్జాతీయ అభివృద్ధి సంఘం (ఐ. డి. ఏ:) నిన్న అమోదం ప్రకటించాయి.

ఐ. డి. ఏ. నుండి భారతకు మొత్తం 10 కోట్ల డాలర్ల పరపతి లభిస్తుంది. నవీ అత్యధిక ప్రాధాన్య రంగాలకు చెందిన 7 పథకాల మద్దతుకు, భారతదేశం పరిశ్రమల దిగుమతిని కొనసాగించడానికి, విస్తరించడానికి తోడ్పడుతుంది. మిగిలిన పథకాలు పథకం మొత్తం 0.75 శాతం సర్వీస్ ఛార్జీతో పథకాలు 50 సంవత్సరాలలో తిరిగి చెల్లించవలసి వుంటుంది.

భారతకు బ్యాంకు యిచ్చే 7 కోట్ల డాలర్ల ఋణం పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ విదేశీమారకం వనరులను పెంచుతుంది, ఇది 7.25 శాతం నడ్డితో 15 సంవత్సరాలలో చెల్లించవలసి వుంటుంది,

బంగ్లాదేశ్‌లో రైలు చార్జీలు పెరుగుదల

ఢాకా, జూన్ 12: బంగ్లాదేశ్ ప్రభుత్వం యుద్ధం వల్ల దెబ్బతినిపోయిన రైలు మార్గాలు పునర్నిర్మాణానికి అభివృద్ధికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో 36 కోట్ల 30 లక్షల రూపాయలు ఖర్చుచేయదలచింది. పార్లమెంటుకు సమర్పించిన రైల్వే బడ్జెట్‌లో ఈ ప్రతిపాదన ఉంది.

రైళ్లు సక్రమంగా నడవకపోవడం, రైలు ప్రయాణాలు చార్జీలను సగటు శాతం పెంచడానికి ప్రతిపాదనలు కూడా అవి నివి.

నాగుండెలు మంటలు ఆర్పాలి
నా స్వామి దీంతము దేర్చాలి...



ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777

హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో



సూపర్ 777 ఉతుకు ప్రపంచములో చమత్కారమైనది!
ఇది క్రొత్త ఫార్ములా. దీనికి ఎక్కువ జిడ్డులను ఎక్కువ తెల్లగా, ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము ఉన్నది—కఠిన నీళ్లలో కూడ! దీని ధర మామూలు బార్ సబ్బుల కంటె తక్కువ కూడ!
ఒక క్రొత్త రకపు ఉతికే బార్‌ను వాడడము ప్రారంభించండి—సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్!

shilpi hpma 6A/73 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Pathrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna. Vijayawada. Phones: 75667 & 75226.